Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక : 92 | పేజీలు 8 | వెల : 5 | బుధవారం 01 అక్టోబర్ 2025






Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 92 పేజీలు 8 వెల : 5 బుధవారం 01 అక్టోబర్ 2025








## వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**సూర్యప్రభ,చంద్రప్రభ వాహనాలపై స్వామివారు**

**డ్రైఫ్రూట్స్‌తో స్నపన తిరుమంజనం**

2వ

# ఢిల్లీలో బిజీబిజీగా సిఎం చంద్రబాబు

**హోంమంత్రి అమిత్ షాతో భేటీ**


**పలు ప్రాజెక్టులపై ఇరు నేతల చర్చలు**

న్యూఢిల్లీ:కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సమావేశంలో అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరం ప్రాజెక్ట్‌పై చర్చించినట్లు సమాచారం. ఏపీలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అమిత్ షాకు చంద్రబాబు వివరించారు. సమారు 40 నిమిషాలపాటు సమావేశం కొనసాగింది. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఏపీకి అండగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ధ్వంసమైన ఆర్థికవ్యవస్థను కేంద్రం అండతో పునరుద్ధరిస్తున్నామని అమిత్‌షాకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరఫున మరింత సహకారం అందించాలని చంద్రబాబు కోరారు. సీఎంతో పాటు భేటీకి కేంద్ర మంత్రుల రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని హాజరయ్యారు. అంతకుముందు జలవనరుల శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులపై చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐతో కలిసి నిర్వహించనున్న సీఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను వీరు ఆహ్వానం పలుకుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. పూర్వోదయ పథకం కింద ఏపీకి ఆర్థికసాయం కోరారు. పూర్వోదయ నిధులతో ఏపీలోని పలు ప్రాంతాల అభివృద్ధి కోసం.. ప్రణాళికలు రూపొందించినట్లు నిర్మలా సీతారామన్‌కు చంద్రబాబు తెలిపారు. అనంతరం సీఐఐ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో జరిగిన సీఐఐ సదస్సులో చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. లాజిస్టిక్స్, డీప్ టెక్నాలజీ, ప్రొడెక్టు పర్ఫెక్షన్ లాంటి కీలకమైన లక్ష్యాలను పెట్టుకున్నామని వివరించారు. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పుడు ఓ నినాదం.. పీ-4 ద్వారా సమీకృత అభివృద్ధి సాధ్యం అవుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు.



## సామాజిక న్యాయం పేరుతో జగన్ మోసం

### మంత్రి పార్థసారథి ఘాటు విమర్శలు



అమరావతి:నేతి బీరకాయలో నేతి ఎలా అయితే ఉండదో.. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ అంటూ చెప్పుకునే జగన్ రెడ్డికి ప్రేమ కూడా అదే విధంగా ఉంటుందని మంత్రి కొలుసు పార్థసారథి వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ సామాజిక న్యాయమని చెప్పడమే కానీ, ఆచరణ ఉండదని విమర్శించారు. బీసీ నాయకుడు చంద్రయ్యను వైసీపీ పాలనలో హత్య చేస్తే, ఆయన కుటుంబానికి జరిగిన అన్యాయానికి కూటమి ప్రభుత్వం మేలు చేస్తుంటే వైసీపీ అడ్డుకుంటోందని మండిపడ్డారు. దీన్ని బట్టి వైసీపీకి బీసీల పట్ల ప్రేమ ఎంత అనేది అర్థం అవుతోందన్నారు. జగన్ పాలనలో అన్ని ముఖ్యమైన పదవుల్లో గానీ, అఖరికి పార్టీ పదవుల్లో కూడా అగ్రవర్ణలతో, వారి సంబంధించిన సామాజికవర్గంతో ప్రభుత్వాన్ని నడిపారని విమర్శించారు. వైసీపీ రౌడీల చేతుల్లో, వైసీపీ ఆరాచక శక్తుల చేతుల్లో చంద్రయ్య బలయ్యాడని.. అన్యాయంగా బలైన చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇస్తామంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. దీనికి వైసీపీలో బీసీలు అని చెప్పుకుంటున్న నాయకులు అందరూ కూడా సమాధానం చెప్పాల్సిందే అని మంత్రి డిమాండ్ చేశారు.

# వచ్చే జనవరిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రారంభం

**సాంకేతిక ఆధారిత రంగాల అభివృద్ధే ప్రధాన లక్ష్యం**

**సౌర, గాలి రెన్యువల్ ఎనర్జీకి అద్భుతమైన అవకాశం**


**ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు రండి**

**విశాఖ సదస్సులో ఆలచోనలు పంచుకుందాం**

**ఢిల్లీ సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు పిలుపు**

**విజినరీ లీడర్ చంద్రబాబు అంటూ గోయల్ ప్రశంసలు**



న్యూఢిల్లీ: సాంకేతిక ఆధారిత రంగాల అభివృద్ధే ప్రధాన లక్ష్యం అని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతిలో 2026 జనవరిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రారంభం కానుందని వెల్లడించారు. ఏపీ 15 శాతం ఆర్థికాభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో పని చేస్తుంది.. అలాగే, భారతదేశంలో సరైన సమయంలో, సరైన రీతిలో, సరైన నాయకత్వం అందిస్తున్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ.. అన్నారు. ఏపీలో సౌర, గాలి రెన్యువల్ ఎనర్జీకి అద్భుతమైన అవకాశం ఉందని చంద్రబాబు నాయుడు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిజీ బిజీగా గడుపుతున్నారు. ఈ సందర్భంగా సీఐఐ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నవంబర్ 14, 15 రెండు రోజుల పాటు విశాఖపట్నంలో జరిగే భాగస్వామ్య సదస్సుకు పెద్ద సంఖ్యలో వాణిజ్య ప్రతినిధుల బృందం రావాలని ఆహ్వానించారు. కేవలం పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించడం లేదు.. సరికొత్త ఆలోచనలను పంచుకునేందుకు పెట్టుబడిదారి ప్రతినిధుల బృందాలు రావాలని పేర్కొన్నారు. ఇక, వ్యాపారం నాకు కొత్తేమీ కాదు.. విశాఖలో ఏడు సార్లు భాగస్వామ్య సదస్సులు నిర్వహించడమే నా నిబద్ధత ఏమిటో స్పష్టమౌతోంది.. ప్రతి సారి దావోస్ లో జరిగే సదస్సుల్లో పాల్గొంటున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

అయితే, ఈజీ ఆఫ్ బిజినెస్ విధానంలో ఏపీ అగ్రస్థానంలో కొనసాగుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్-2047 లక్ష్యంగా ఏపీ సమగ్రాభివృద్ధి సాధించాలన్నదే మా ధ్యేయం..

ఇక, ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన ఓడ రేవులు ఏపీలో అందుబాటులోకి ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఎంతో వేగంగా పారిశ్రామికీకరణ జరిగే అవకాశం దేశంలో ఉంది.. హైదరాబాద్ ఎంతో నివాసయోగ్యమైన నగరం.. అత్యంత అధిక తలసరి ఆదాయం ఉన్న నగరం హైదరాబాద్.. గతంలో హైదరాబాద్ ను అలా అభివృద్ధి చేసే అవకాశం నాకు లభించింది.. మరో నగరం అమరావతిని కూడా అభివృద్ధి చేసే అదృష్టం నాకు దొరికింది.. ఏపీలో పుష్కలంగా నదీ జలాల లభ్యత ఉందని సీఎం చంద్రబాబు తెలియజేశారు. ఢిల్లీలో జరుగుతున్న సీఐఐ సమ్మిట్ లో పాల్గొన్న కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. చంద్రబాబు నా పెద్దన్న.. సంస్కరణల ఆర్కిటెక్ట్ అని పేర్కొన్నారు. ఇక, ఐటీ రంగంలో చంద్రబాబు కృషి ప్రశంసనీయం.. ఈ రోజు దుర్గాష్టమి, చెడుపై మంచి విజయం సాధించిన రోజు అన్నారు. ఇక, విశాఖపట్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 7వ సారి భాగస్వామ్య సదస్సు నిర్వహించ బోతున్నారు. వైజాగ్ మంచి అందమైన నగరం.. పెట్టుబడులు పెట్టేందుకు అనువైన నగరం విశాఖపట్నం.. మనందరి మంచి భవిష్యత్తు కోసమే భాగస్వామ్యం అవసరం అని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేసిన జీఎస్టీ సంస్కరణలతో వినియోగదారులకు మంచి ప్రోత్సాహం కలిగిస్తుంది అని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి గోయల్ చెప్పుకొచ్చారు. వసుధైక కుటుంబం అనే స్ఫూర్తితో భారత్ నిర్ణయాలు తీసుకుంటోంది అని తెలిపారు. కేంద్రం తీసుకున్న అనేక నిర్ణయాలు దేశ ప్రజల అభివృద్ధికి దోహదపడుతాయని పేర్కొన్నారు. చంద్రబాబు లాంటి విజనరి లీడర్ ఉంటే ఏపీ అద్భుతంగా డెవలప్‌మెంట్ అవుతుందని వెల్లడించారు.

# ట్యాంక్‌బండ్‌పై ఘనంగా సద్దుల బతుకమ్మ



**ఆకట్టుకున్న మహిళల బతుకమ్మ ప్రదర్శన**

**హాజరైన మంత్రులు కొండా సురేఖ, పొన్నం తదితరులు**

హైదరాబాద్: సద్దుల బతుకమ్మ వవేడుకలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పండుగ చివరి రోజు కావడంతో.. భాగ్యనగరం అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌పై నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంట్టాయి. మహిళలు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. బతుకమ్మ చుట్టూ.. చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. తొమ్మిది రోజులు జరిగే... బతుకమ్మ పండుగలో రోజుకో ప్రత్యేకత ఉంటుంది. సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మగా నిలిచే బతకమ్మ పండుగలో మంగళవారం చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ. ఈ బతుకమ్మ పండుగ స్త్రీ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ క్రమంలో బతుకమ్మ వేడుకల ముగింపు కార్యక్రమం హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఘనంగా జరిగింది. అమర వీరుల స్మారకం నుంచి ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ ఘాట్ వరకు దాదాపు 700 బతుకమ్మలతో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ, టూరిజం కార్పొరేషన్ ఎండీ క్రాంతి, సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారధ, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సాంస్కృతిక సారధి ఛైర్‌పర్సన్ విమలక్క, డిప్యూటీ మేయర్ శ్రీలత తదితరులు.. బతుకమ్మ పాటలకు మహిళలతో కలిసి నృత్యం చేశారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా సచివాలయంపై 3డీ మ్యాప్ లేజర్ షో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... బతుకమ్మ వేడుకలకు గిన్నిస్ రికార్డులు వచ్చేలా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కొంతమంది గతంలో బతుకమ్మ వేడుకల్లో డిస్కో డ్యాన్సులు ఆడేవాళ్లు. డిస్కో డ్యాన్సుల సంప్రదాయం ఇప్పుడు లేదు. పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలను కొనసాగిద్దాం అని పేర్కొన్నారు.



# చేపలవేటలో అప్రమత్తంగా ఉండాలి

**శ్రీలంక నుంచి విడుదలైన మత్స్యకారులకు అచ్చన్న సూచన**



అమరావతి:చేపల వేట సమయంలో చాలా అప్రమత్తంగా వ్యవహరించాలని మత్స్యకారులకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. శ్రీలంక నావికా దళం విడుదల చేసిన ఏపీకి చెందిన నలుగురు మత్స్యకారులు మంగళవారం అమరావతిలో మంత్రి అచ్చెన్నాయుడు కలిశారు. తమ విడుదల కోసం ప్రభుత్వం చేసిన కృషి చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. శ్రీలంక నుంచి ఈ మత్స్యకారులు.. కాకినాడ స్వస్థలం చేరుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చిత్రపటానికి వారు పాలాభిషేకం చేసి.. ఆనందం వ్యక్తం చేశారు. తమ విడుదలకు సహాయ సహకారాలు అందించిన మంత్రి అచ్చెన్నాయుడికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులు.. ఈ ఏడాది ఆగస్టు మాసం ప్రారంభంలో వ్యాపార నిమిత్తం తమిళనాడులోని నాగపట్టణం వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వారు.. శ్రీలంక ప్రాదేశిక సముద్ర జలాల్లోకి ప్రవేశించారు. దీంతో వారిని శ్రీలంక నావిక దళ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఈ అంశాన్ని మత్స్యకారుల కుటుంబ సభ్యులు.. రాజ్యసభ సభ్యుడు, టీడీపీ నేత సానా సతీష్ ద్వారా వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి అచ్చెన్నాయుడి దృష్టికి తీసుకు వెళ్లారు. దీనిని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లారు. సిఎం చంద్రబాబు వెంటనే రంగంలోకి దిగి.. న్యూఢిల్లీలోని ఏపీ రెసిడెన్స్ కమిషనర్ అర్జా శ్రీకాంత్‌కు కీలక ఆదేశాలు జారీ చేశారు. న్యూఢిల్లీలోని శ్రీలంక ఉన్నతాధికారులతో వరుస భేటీలు నిర్వహించి.. వారిని విడుదల చేసేందుకు మార్గాన్ని సుగమం చేశారు. అనంతరం వారు ఇటీవల న్యూఢిల్లీ చేరుకున్నారు. ఆ తర్వాత వారి స్వస్థలం కాకినాడకు చేరుకున్నారు.

వారు ఇంటికి చేరుకోవడంతో.. ఆ కుటుంబ సభ్యుల్లో ఆనందం వెల్లువిరిసింది. దాంతో తమ విడుదలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా మత్స్యకారులు పేరు పేరునా.

# బ్యాంకుల్లో డబ్బులు దాచుకుంటున్నారా?



బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసే వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరిగిపోయింది. ఆకర్షణీయ స్థాయిలో వడ్డీ రేట్లు వస్తుండటం దీనికి కారణంగా చెప్పొచ్చు. ఆర్‌బీఐ కిందటేడాది మార్చి నుంచి వరుసగా రెపో రేట్లను పెంచుకుంటూ పోతున్న వేళ బ్యాంకులు.. లపై మంచి వడ్డీ అందిస్తున్నాయి. అయితే ఇప్పుడు ఏ బ్యాంకులో ఎఫ్‌డీ వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.ప్రజలకు ఇన్వెస్ట్‌మెంట్లపై మనసు మళ్లింది. ముఖ్యంగా కరోనా తర్వాతి కాలంలో ప్రజల్లో ధోరణి మారింది. ఇక పొదుపులో స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్లు వంటివి ఉన్నప్పటికీ.. వీటిల్లో రిస్క్ ఉంటుందని చెప్పొచ్చు. అందుకే బ్యాంకుల్లో చేసే వారి సంఖ్య పెరిగింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ గత సంవత్సరం నుంచి వరుసగా రెపో రేట్లను పెంచుకుంటూ పోయింది. ఈ క్రమంలోనే 250 బేసిస్ పాయింట్లు పెంచి 4 శాతం నుంచి 6.50 శాతానికి చేర్చింది. ఇక ఫిక్స్‌డ్ డిపాజిట్లు.. కేవలం సీనియర్ సిటజెన్లకు మాత్రమే కాదు.. ఎవరికైనా నిర్దిష్ట కాల వ్యవధిలో మంచి రాబడి రావాలనుకుంటే వీటిని ఎంచుకోవచ్చు.

అయితే ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసే ముందు వడ్డీ రేట్లను పోల్చుకోవాలి. ఏ బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ వస్తుందో చూడాలి. ఒక్కో బ్యాంకులో వడ్డీ రేట్లు ఒక్కోలా ఉంటాయి. ఇంకా టెన్యూర్లను బట్టి మారుతుంటాయి. అయితే రూ. కోటి లోపు డిపాజిట్లపై వడ్డీ రేట్లు ఏ బ్యాంకులో ఎలా ఉన్నాయో మనం ఇప్పుడు చూద్దాం. 6 నెలల నుంచి ఏడాది లోపు టెన్యూర్ ఉన్న డిపాజిట్లపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 5.25 శాతం నుంచి 5.75 శాతం వడ్డీ వస్తుంది. అదే ఏడాది నుంచి రెండేళ్ల టెన్యూర్ ఉన్న డిపాజిట్లపై 6.80- 7.10 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. రెండేళ్ల నుంచి మూడేళ్ల డిపాజిట్లపై 7 శాతం వడ్డీ వస్తోంది. ఇక ఐదేళ్లు పైబడిన డిపాజిట్లపై 6.50 శాతం వడ్డీ ఇస్తోంది. ఐసీఐసీఐ బ్యాంకులో చూస్తే వడ్డీ రేట్లు 6 నెలల నుంచి ఏడాది లోపు డిపాజిట్లపై మాత్రం 4.75 శాతం నుంచి 6 శాతం వడ్డీ వస్తోంది. ఏడాది నుంచి రెండేళ్ల వ్యవధి డిపాజిట్లపై 6.70 శాతం నుంచి 7.10 శాతం వరకు వడ్డీ ఆఫర్ చేస్తోంది. 2 సంవత్సరాల నుంచి 3 సంవత్సరాల డిపాజిట్లపై 7-7.10 శాతం వడ్డీ ఇస్తోంది. ఐదేళ్ల కంటే ఎక్కువ టెన్యూర్ డిపాజట్లపై ఐసీఐసీఐ బ్యాంక్.. 6.9 శాతం నుంచి 7 శాతం వరకు ఇస్తోంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో 6 నెలల నుంచి ఏడాది టెన్యూర్ ఉన్న లపై 4.50 శాతం నుంచి 6 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. సంవత్సరం నుంచి 2 ఏళ్ల కాల పరిమితి ఉన్న డిపాజిట్స్‌పై మాత్రం 6.60 శాతం నుంచి 7.10 శాతం వడ్డీ ఇస్తోంది. ఇక 2 సంవత్సరాల నుంచి మూడేళ్ల వ్యవధి ఉన్న డిపాజిట్లపై 7-7.15 శాతం ఇస్తోంది. పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఏడాది లోపు టెన్యూర్ ఉన్న డిపాజిట్లు చేసే వారికి 6 నుంచి 6.25 శాతం వడ్డీ వస్తోంది. ఏడాది నుంచి రెండేళ్లపై 6.75 శాతం నుంచి 7.25 శాతం వడ్డీ వస్తోంది. ఇక రెండేళ్ల నుంచి మూడేళ్ల వ్యవధి డిపాజిట్లపై 6.80-7 శాతం వడ్డీ వస్తోంది. ఐదేళ్లు పైబడిన టెన్యూర్డ్ డిపాజిట్లపై 6.50 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.

# దిగ్గజ బ్యాంక్ గుడ్‌న్యూస్..



దేశంలో 85 ఏళ్ల చరిత్ర కలిగిన దిగ్గజ బ్యాంక్ తమ కస్టమర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. రూ.2 కోట్ల లోపు ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను సవరిస్తున్నట్లు తెలిపింది. అందులో ఆ స్పెషల్ స్కీమ్ వడ్డీ రేటు పెంచింది. కొత్త రేట్లు ఎలా ఉన్నాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం. 5 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రైవేట్ రంగ బ్యాంకు జమ్మూ కాశ్మీర్ బ్యాంకు తమ కస్టమర్లకు శుభవార్త అందించింది. రూ. 2 కోట్ల లోపు ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరిస్తున్నట్లు ప్రకటించింది. అందులో 555 రోజుల స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్ వడ్డీ రేట్లను 40 బెసిస్ పాయింట్ల మేర పెంచుతున్నట్లు తెలిపింది. ఈ సవరించిన వడ్డీ రేట్లు నవంబర్ 11, 2023 నుంచి అమల్లోకి వచ్చాయని బ్యాంకు తెలిపింది. ఈ బ్యాంకు 1938 వ సంవత్సరంలో ప్రారంభమైంది.

555 రోజుల స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్..

జమ్మూకశ్మీర్ బ్యాంకు తమ కస్టమర్ల కోసం 555 రోజుల స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్ అందిస్తోంది. తాజాగా ఈ స్పెషల్ ఎఫ్‌డీ వడ్డీ రేట్లను 40 బేసిస్ పాయింట్లు పెంచింది. ప్రస్తుతం డొమెస్టిక్, ఎన్ఆర్ఈ, ఎన్ఆర్ఓ కస్టమర్లకు 7.10 శాతంగా ఉన్న వడ్డీ రేట్లను 7.50 శాతానికి పెంచింది. అలాగే సీనియర్ సిటిజన్లకు 8 శాతం వడ్డీ రేట్లను అందిస్తోంది. జమ్మూకశ్మీర్ లేటెస్ట్ ఎఫ్‌డీ రేట్లు.. 7 రోజుల నుంచి 45 రోజుల వరకు టెన్యూర్ కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 3.50 శాతం వడ్డీ రేటును అందిస్తోంది.46 రోజుల నుంచి 90 రోజుల డిపాజిట్లపై 4. 60 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది.91 రోజుల నుంచి 180 రోజుల టెన్యూర్ డిపాజిట్లపై 4. 75 శాతం వడ్డీ అందిస్తుంది.181 రోజుల నుంచి 270 రోజుల డిపాజిట్లపై 5.60 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది.222 రోజుల కాలపరిమితి కలిగిన ఫిక్స్డ్ డిపాజిట్లపై బ్యాంకు 6. 30 శాతం వడ్డీ రేటు ఇస్తోంది.271 రోజుల నుంచి 332 రోజుల డిపాజిట్లపై బ్యాంకు 6. 00 శాతం వడ్డీ రేటు కల్పిస్తోంది.333 రోజుల టెన్యూర్ కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6.60 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది.334 రోజుల నుంచి ఒక ఏడాది లోపు డిపాజిట్లపై 6. 00 శాతం వడ్డీ అందిస్తుంది.ఒక ఏడాది నుంచి 554 రోజుల వరకు డిపాజిట్లపై బ్యాంకు 7.10 శాతం వడ్డీ అందిస్తోంది. 555 రోజుల కాల పరిమితి కలిగిన డిపాజిట్లపై 7. 50 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. 556 రోజుల నుంచి రెండు ఏళ్లలోపు డిపాజిట్లపై బ్యాంకు 7. 10 శాతం వడ్డీ కల్పిస్తోంది. 2 ఏళ్ల నుంచి 3

# సహారా గ్రూప్ చీఫ్ మృతి..



సహారా గ్రూప్ అధినేత సుబ్రతా రాయ్ మంగళవారం రాత్రి కన్నుమూశారు. ఆయన మరణానంతరం ప్రధానంగా సెబీ వద్ద ఉన్న రూ.25 వేల కోట్ల నగదు ఫోకస్‌లోకి వచ్చింది. సహారా గ్రూప్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ సుబ్రతా రాయ్ కన్నుమూశారు. 75 ఏళ్ల ఆయన గుండెపోటు రావడంతో మంగళవారం రాత్రి 10.30 గంటల ప్రాంతంలో తుది శ్వాస విడిచినట్లు సహారా గ్రూప్ ప్రకటన చేసింది. అయితే, ఇప్పుడు ఓ అంశం తెరపైకి వచ్చింది. అదే సెబీ వద్ద పంపిణీ చేయకుండా ఉన్న రూ.25 వేల కోట్ల నిధులు అంశం వెలుగులోకి వచ్చింది. ఆ డబ్బులు సహారా ఇన్వెస్టర్లకు పంపిణీ చేస్తారా? సుబ్రతా రాయ్ మృతి నేపథ్యంలో ఏం జరగనుంది? అనేది ప్రస్తుతం చర్చకు దారి తీసింది. ఆ వివరాలు ఓసారి పరిశీలించే ప్రయత్నం చేద్దాం. సహారా గ్రూప్ చీఫ్ సుబ్రతా రాయ్ మరణానంతరం క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ ఖాతాల ఉన్న పంపిణీ చేయని ఫండ్స్ రూ.25 వేల కోట్లు ప్రస్తుతం ఫోకస్ లోకి వచ్చాయి. ఆయన పోజీ స్కీమ్‌లతో నిబంధనలు అతిక్రమించినట్లు నియంత్రణ, చట్టపరమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. 2011లో క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజీ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబీ.. రెండు సహారా గ్రూప్ సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. అందులో సహారా ఇండియా రియల్ ఎస్టేట్ కార్పొరేషన్ లిమిటెడ్, సహారా హౌసింగ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌లు ఉన్నాయి. బాండ్ల ద్వారా సుమారు 3 కోట్ల మంది ఇన్వెస్టర్ల ద్వారా సేకరించిన డబ్బులను రిఫండ్ చేయాలని ఆదేశించింది సెబీ. తమ రూల్స్, రెగ్యులేషన్స్‌ను అతిక్రమించినట్లు గుర్తించిన క్రమంలో ఈ ఆదేశాలు జారీ చేసింది సెబీ. దీర్ఘకాలం పాటు ఈ అంశంపై పోరాటం చేశారు సహారా చీఫ్ సుబ్రతా రాయ్. అయితే, సుప్రీం కోర్టులో ఆయనకు ఎదురుదెబ్బ తగిలింది. ఆగస్టు 31, 2012న సెబీ ఆదేశాలను సమర్థిస్తూ సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. సహారాకు చెందిన ఆ రెండు సంస్థలు ఇన్వెస్టర్ల నుంచి వసూలు చేసిన డబ్బులను 15 శాతం వడ్డీ రేటుతో తిరిగి చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. అయితే, 95 శాతానికిపైగా ఇన్వెస్టర్లకు నేరుగా రిఫండ్ చేసినట్లు గ్రూప్ వెల్లడించింది. అయినప్పటికీ పెట్టుబడిదారులకు తదుపరి రిఫండ్ కోసం సెబీ వద్ద దాదాపు రూ.24 వేల కోట్లు డిపాజిట్ చేయాల్సిందిగా సుప్రీం కోర్టు తెలిపింది. 11 ఏళ్ల తర్వాత సుమారు రూ.138.07 కోట్లు రీఫండ్ చేసినట్లు సమాచారం. మరోవైపు.. సెబీ ప్రత్యేకంగా తెరిచిన బ్యాంక్ ఖాతాలో రూ.24 వేల కోట్లు జమ చేయగా.. ఇప్పుడు అవి రూ.25 వేల కోట్లకు చేరినట్లు తెలుస్తోంది. సెబీ వార్షిక నివేదిక ప్రకారం.. మార్చి 31, 2023 నాటికి 19,650 దరఖాస్తులు వచ్చాయి. అందులో 17,526 దరఖాస్తులకు సంబంధించి రూ. 138.07 కోట్లు రిఫండ్ చేసింది. అందులో వడ్డీ రూ.67.98 కోట్లుగా ఉన్నట్లు తెలిపింది. మిగిలిన దరఖాస్తుల కు సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించక పోవడంతో వాటిని తిరస్కరించినట్లు తెలిపింది. ప్రస్తుతం సహారా గ్రూప్ అధినేత సుబ్రతా రాయ్ మృతి చెందిన క్రమంలో మరోసారి ఆ రూ.25 వేల కోట్లు ఫోకస్‌లోకి వచ్చాయి. ప్రస్తుతం సెబీ ఎలాంటి నిర్ణయం తీసుకోనుందని వేచి చూడాల్సిందే.

# పీఎం కిసాన్ డబ్బులు పడ్డాయ్..

పీఎం కిసాన్ నిధుల్ని ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. నవంబర్ 15న ఝూరడ్ పర్యటనలో ఉన్న ప్రధాని.. 15వ విడత డబ్బుల్ని రైతుల అకౌంట్లలో వేశారు. మొత్తం 8 కోట్ల మందికిపైగా అర్హులైన రైతుల ఖాతాల్లోకి రూ. 18 వేల కోట్లకుపైగా నగదు జమ అయింది. ఈ స్కీం కింద 15వ విడతలో భాగంగా ఒక్కో రైతు అకౌంట్లోకి రూ. 2 వేలు వచ్చి చేరాయి. పీఎం కిసాన్ అధికారిక పోర్టల్ ప్రకారం.. పీఎం కిసాన్ రిజిస్టర్డ్ రైతులు ఇ-కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలి. పీఎం కిసాన్ పోర్టల్‌లో ఈ ఓటీపీ బేస్డ్ ఇకేవైసీ అందుబాటులో ఉంది. బయోమెట్రిక్ బేస్డ్ ఇ-కేవైసీ కోసం అయితే కామన్ సర్వీస్ సెంటర్లను సందర్శించాలి. రైతుల సంక్షేమం కోసం.. పంట సాయం అందించే ఉద్దేశంతో కేంద్రం.. దీనికింద అర్హులైన రైతులకు ఏటా పంటసాయం కింద రూ. 6 వేలు అందిస్తోంది. ప్రతి 4 నెలల కు ఓసారి రూ. 2 వేల చొప్పున ఇస్తోంది. ఈ డబ్బు లు నేరుగా రైతుల అకౌంట్లలో జమవుతాయి. ఇకేవైసీ పూర్తి చేసిన రైతుల ఖాతాల్లో మాత్రమే డబ్బు లు పడతాయని కేంద్రం ఇప్పటికే స్పష్టం చేసింది. డబ్బులు పడకున్నా.. అసలు బెనిఫిషియరీ లిస్ట్‌లో మీ పేరు ఉందో లేదో కూడా చెక్ చేసుకోవచ్చు. దీని కోసం పీఎం కిసాన్ పోర్టల్‌లో బెనిఫిషియరీ లిస్ట్‌లో మీ రాష్ట్రం, జిల్లా, ఉప జిల్లా , బ్లాక్, విలేజ్ ఎంటర్ చేసి గెట్ రిపోర్ట్‌పై క్లిక్ చేయాలి. అక్కడ మీ పేరు ఉందో లేదో తెలుస్తోంది.

# సెకెనుకి 150 సినిమాలు..

గత రెండు దశాబ్దాల్లో ప్రపంచ అభివృద్ధిలో చైనా తనదైన ముద్ర వేస్తోంది. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ అమెరికా వంటి అగ్రరాజ్యాన్ని సైతం అధిగమించి ముందుకెళ్తోంది. తాజాగా, ఇంటర్నెట్ సేవలకు సంబంధించిన మరో సంచలనానికి తెరతీసింది డ్రాగన్. ఏకంగా ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్‌ను ఆవిష్కరించి.. ఆశ్చర్యానికి గురిచేసింది. దీని వేగం 1.2 టెరా బైట్స్ కాగా.. ఇప్పటి వరకూ అమెరికాలో ఉన్న 5 జీ వేగం 400 గిగా బైట్లు. సాంకేతిక అభివృద్ధి విషయంలో చైనా మరో సంచలనా నికి తెరతీసింది. ప్రపంచంలోని అత్యంత వేగ వంతమైన ఇంటర్నెట్ నెట్‌వర్క్‌ను చైనా సంస్థ లు సోమవారం ఆవిష్కరించాయి. సెకనుకు 1.2 టెరాబైట్ డేటాను ప్రసారం చేయగల సామర్థ్యం దీని సొంతమని సౌత్ చైనా మార్నిం గ్ పోస్ట్ కథనం పేర్కొంది. ఈ వేగం ప్రస్తుత ప్రధాన ఇంటర్నెట్ మార్గాల కంటే పది రెట్లు ఎక్కువని తెలిపింది.



ఈ ప్రాజెక్ట్‌ను సింఘువా విశ్వవిద్యాలయం, చైనా మొబైల్, హువాయ్ టెక్నాలజీస్, సెర్నెట్ కార్పొరేషన్ సంయుక్తంగా చేపట్టాయి. మొత్తం 3,000 కిలోమీటర్లకు పైగా విస్తరించిన ఈ నెట్‌వర్క్.. బీజింగ్, వుహాన్, గ్వాంగ్జూలను విస్తృతమైన ఆప్టికల్ ఫైబర్ కేబులింగ్ సిస్టమ్ ద్వారా అనుసంధానం చేస్తుంది. సెకనుకు 1.2 టెరాబైట్‌ల (1,200 గిగాబైట్‌లు) డేటాను ప్రసారం చేసే సామర్థ్యా న్ని కలిగి ఉంది. ప్రస్తుతం ప్రపంచంలోని చాలా ఇంటర్నెట్ నెట్‌వర్క్‌లు సెకనుకు కేవలం 100 గిగాబైట్ల వేగంతో పనిచేస్తాయి. అమెరికా ఇటీవలే సెకనుకు 400 గిగాబైట్ల వేగంతో 5జీ ఇంటర్నెట్‌ను ఆవిష్కరించింది. ముఖ్యంగా బీజింగ్-వుహాన్-గ్వాంగ్జూ కనెక్షన్ చైనా భవిష్యత్తు ఇంటర్నెట్ టెక్నాలజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భాగం. దశాబ్దం పాటు కొనసాగిన కార్యాచరణ, జాతీయ చైనా ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నెట్‌వర్క్ (సెర్నెట్) కృషికి ఫలితం ఇది. జులైలో యాక్టివ్ చేసిన ఈ ప్రాజెక్టును సోమవారం అధికారికంగా ప్రారంభించారు. నెట్‌వర్క్ అన్ని ఆపరేషనల్ పరీక్షలను విజయవంతంగా పూర్తిచేసి, విశ్వసనీ యంగా పనిచేసినట్టు అధికారులు తెలిపారు. హువాయి టెక్నాలజీస్ వైస్-ప్రెసిడెంట్ వాంగ్ లీ మాట్లాడుతూ.. నెట్‌వర్క్ నిజంగా ఎంత వేగం గా ఉందో అర్థం చేసుకోవడానికి ఇదో ఉదా హరణ అని అన్నారు. 'ఇది కేవలం ఒక సెకను లో 150 హై-డెఫినిషన్ ఫిల్మ్‌లకు సమానమైన డేటాను బదిలీ చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది' అని వివరించారు. 'సూపర్‌ఫాస్ట్ లైన్ విజయవంతమైన ఆపరేషన్ మాత్రమే కాదు, చైనాకు ఇంకా వేగవంతమైన ఇంటర్నెట్‌ను నిర్మించడానికి అధునాతన సాంకేతికతను కూడా అందిస్తుంది'అని చైనీస్ అకాడమీ ఆఫ్ ఇంజనీరింగ్‌కు చెందిన ఎఫ్ఐటీఐ ప్రాజెక్ట్ లీడర్ వు జియాన్‌పింగ్ వ్యాఖ్యానించారు. సింఘువా యూనివర్సిటీకి చెందిన జు మింగ్‌వీ దీనిని సూపర్‌ఫాస్ట్ రైలు ట్రాక్‌తో పోల్చారు. అదే స్థాయిలో డేటాను తీసుకువెళ్లేందుకు 10 సాధారణ ట్రాక్‌ల అవసరాన్ని ఇది భర్తీ చేస్తుందని, ఫలితంగా మరింత ఖర్చుతో కూడుకున్న, నిర్వహించదగిన వ్యవస్థ ఏర్పడుతుందని వివరించారు. దీనికి అవసరమైన సిస్టమ్ సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ అన్నీ దేశీయంగా తయారుచేసినట్టు ఆయన వెల్లడించారు.

# నా బ్లడ్‌తో మా నాన్న వయసు తగ్గిపోయింది



భూమిపై పుట్టిన ప్రతి జీవీ గిట్టక మానదు.. ఎంతటి వాళ్లైనా మరణాన్ని తప్పించుకోలేరు. కానీ, అందుబాటులోకి వచ్చిన ఆధునిక శాస్త్ర సాంకేతిత, వైద్యం ద్వారా వయసురీత్యా శరీరంలో వచ్చే మార్పులను మాత్రం తప్పించుకోవచ్చని చెబుతున్నారు. వయసు పెరుగుతున్నా కొద్దీ తమ శరీరంలో చోటుచేసుకునే మార్పులపై చాలా మంది నిరాశకు గురవుతారు. ఈ నిరుత్సాహాన్ని తగ్గించేందుకు సరికొత్త టెక్నాలజీ పుట్టుకొచ్చింది దీని ద్వారా ఆరోగ్యకరంగా, ఎక్కువ కాలం జీవించే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు అంటున్నారు.

అమెరికాకు చెందిన వ్యాపారవేత్త బ్రెయిన్ జాన్సన్ జన్యుపరమైన చికిత్సతో తన వయసు తగ్గించుకోడానికి ఏడాదికి కోట్లాది రూపాయలను ఖర్చుచేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ చికిత్స వల్ల తన వయసు మాత్రమే కాకుండా అతడి తండ్రి వయసు కూడా తగ్గిపోయిందని చెప్పాడు. తన రక్తాన్ని ఎక్కించుకున్న తన తండ్రి వయసు 25 ఏళ్లు తగ్గిపోయిందని ట్వీట్ చేశాడు. తన ఒంటి నుంచి తీసిన లీటరు ప్లాస్మాను 71 ఏళ్ల వయసున్న తన తండ్రికి ఎక్కించడంతో ఆయన వయసు 46కు తగ్గిపోయిందని ట్విట్టర్‌లో వెల్లడించాడు. అయితే, ఈ ప్రక్రియలో చాలా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని, ఫలితాల విషయంలో కొన్ని పరిమితులను గుర్తించినట్టు తెలిపారు. 'నా రక్తంలోని లీటరు ప్లాస్మాను స్వీకరించిన తర్వాత మా నాన్న (71 ఏళ్లు) వృద్ధాప్య వేగం 25 సంవత్సరాలకు సమానంగా తగ్గింది.. చికిత్స తీసుకున్నన ఆరు నెలల తర్వాత కూడా అదే స్థాయిలో ఉంది. అంటే ఏమిటి? మనం ఎంత పెద్దవారైతే అంత వేగంగా వృద్ధాప్యం వస్తుంది. నా ప్లాస్మాలో 1 లీటరు తీసుకున్న తర్వాత మా నాన్న 46 ఏళ్ల వయస్సుకు తగ్గిపోయారు.. గతంలో అతను 71 ఏళ్ల వయస్సు వృద్ధాప్యంలో ఉన్నాడు. నేను అతడి రక్తం పంచుకుపుట్టిన వ్యక్తిని' అని ట్వీట్ చేశారు. ఆయన వృద్ధాప్య రేటు తగ్గడానికి కారణం తన నుంచి తీసుకున్న లీటరు కంటే అతడి స్వంత ప్లాస్మాలోని 600 మిల్లీలీటర్లను తొలగించడం వల్ల కావచ్చునని కూడా అభిప్రాయపడ్డారు. కాగా, ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వయసు తగ్గించేందుకు తాను తీసుకుంటున్న చికిత్సల గురించి బ్రెయిన్ వెల్లడించిన విషయం తెలిసిందే. చికిత్సలో భాగంగా రోజుకు 111 ఔషధాలను తీసుకుంటూ.. పురోగతిని ట్రాక్ చేయడానికి వివిధ ఆరోగ్య పర్యవేక్షణ పరికరాలను కూడా ఉపయోగిస్తున్నారు. తలపై ఎరుపు కాంతికి, మలం నమూనాలను సేకరించడానికి బేస్ బాల్ టోపీని ధరిస్తారు. అంతేకాదు, రాత్రివేళ అంగస్తంభనలను గమనించేందుకు పురుషాంగానికి చిన్న జెట్ ప్యాక్‌ను అమర్చి నిద్రపోతారు. తన మొత్తం శరీరాన్ని యాంటీ ఏజింగ్ అల్గారిథమ్‌కి మార్చడమే లక్ష్యమని జాన్సన్ చెప్పారు. ప్రస్తుతం ఆయన వయసు 46 ఏళ్లు కాగా.. అవయవాలు 18 ఏళ్ల యువకుడిలా పనిచేయించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉదయం 5 గంటల కల్లా నిద్రలేచే జాన్సన్.. 11 గంటలకే లంచ్ పూర్తిచేస్తారు. ఉదయం 6 నుంచి 11 గంటల మధ్య 2,250 క్యాలరీల ఆహారం తీసుకుంటారు. రాత్రి 8.30 గంటలకే నిద్రపోతారు. ఈ చికిత్స కోసం ఏకంగా 30 మంది వైద్యులను నియమించుకోవడం గమనార్హం.

# పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంతో ఆయుధాలు అమ్ముకుంటోందా..?

పాకిస్థాన్‌లో ప్రస్తుతం దారుణమైన పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతోంది. ఒకవైపు రాజకీయంగా అస్థిరత ఏర్పడగా.. మరోవైపు.. ఆర్థిక సంక్షో భంతో తీవ్ర ఇబ్బందుల్లో చిక్కుకుంది. ఈ క్రమంలోనే ఆ దేశం గురించి సంచలన విషయం ఒకటి బయట పడింది. ఆర్థికంగా తీవ్రంగా కూరుకుపోయిన పాక్.. తమ వద్ద ఆయుధాలను బయటి దేశాలకు విక్రయించి.. డబ్బులు సమకూర్చుకుంటోందని కథనాలు వెలువడటం సంచలనంగా ఆర్థిక సంక్షోభం నుంచి బయటికి వచ్చేందుకు తమ వద్ద ఉన్న ఆయుధాలను విక్రయిస్తోందని పాక్ మీడియా పేర్కొనడం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాశంగా మారింది. ప్రస్తుతం రష్యా- ఉక్రెయిన్ మధ్య దాదాపు 2 ఏళ్లుగా సాగుతున్న యుద్ధం నేపథ్యంలో డబ్బులు సంపాదించుకు నేందుకు పాకిస్థాన్ ఉక్రెయిన్‌కు ఆయుధాలను అమ్ముకుంటోందని పేర్కొంది. ఈ ఆయుధా లను విక్రయించడంలో భాగంగా గత సంవత్సరం పాకిస్థాన్.. అమెరికాకు చెందిన 2 ప్రైవేట్ కంపెనీలతో ఆయుధ ఒప్పందాలు చేసుకుందని వెల్లడించింది. ఆ ఒప్పందం ద్వారా 364 మిలియన్ డాలర్లు అంటే మన భారత కరెన్సీలో రూ. 3 వేల కోట్లకు పైగా పాకిస్థాన్ సంపాదించినట్లు తెలుస్తుంది. రష్యాతో ఉక్రెయిన్ చేస్తున్న యుద్ధంలో భాగంగా ఉక్రెయిన్‌కు మందుగుండు సామగ్రిని సరఫరా చేయడం ద్వారా పాకిస్తాన్ ఈ రూ.3 వేల కోట్లను సంపాదించిందని పాక్ మీడియా తెలిపింది. అమెరికన్ ఫెడరల్ ప్రొక్యూర్‌మెంట్ డేటా సిస్టమ్ నుంచి వెల్లడైన ఈ ఒప్పందం వివరాల ప్రకారం.. అమెరికాకు చెందిన గ్లోబల్ మిలిటరీ, నార్త్రోప్ గ్రుమ్మన్ అనే రెండు కంపెనీలకు 155 ఎంఎం షెల్స్‌ను విక్ర యించేందుకు పాకిస్తాన్ ఒప్పందాలు చేసుకు ఒదని బీబీసీ ఉర్దూ ఒక కథ నాన్ని ప్రసారం చేసింది. అయితే డబ్బును సమకూర్చుకునేందుకు తాము ఆయుధాలను విక్రయించినట్లు వస్తున్న వార్తలు, కథనాలను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఉక్రెయిన్‌కు తాము ఎలాంటి మందుగుండు సామాగ్రిని అందించలేదని పాకిస్థాన్ స్పష్టం చేసింది. ఇక ఇదే విషయాన్ని ఇస్లామాబాద్‌లోని పాక్ విదేశాంగ కార్యాలయం కూడా వెల్లడిం చింది. ఉక్రెయిన్‌కు ఆయుధాలు, మందుగుండు సామగ్రిని విక్రయించినట్లు వస్తున్న ఆరోపణ లను



కొట్టిపారేసింది. ఈ మేరకు ఉక్రెయిన్, రష్యా మధ్య కొనసాగుతున్న యుద్ధంలో పాకిస్తాన్ రెండు దేశాల మధ్య తటస్థ విధానాన్ని కొనసాగిస్తోందని పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయం తాజాగా ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు వారికి ఎలాంటి ఆయుధాలు గానీ.. మందుగుండు సామాగ్రిని కానీ అమ్ముకోలేదని స్పష్టం చేసింది. అయితే ఈ ఒప్పందాలు జరిగినట్లు చెబుతున్న సమయంలో పాకిస్థాన్‌లో ఇమ్రాన్‌ఖాన్ నేతృత్వంలోని పాకిస్తాన్ డెమోక్రటి క్ మూవ్‌మెంట్ పాలనలో జరిగాయని పేర్కొంది. అయితే గత సంవత్సరం ఏప్రిల్‌లో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి ప్రధాని ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పాకిస్థాన్ డెమోక్రటిక్ మూవ్‌మెంట్ ప్రభుత్వాన్ని.. పీఎండీ పార్టీ గద్దె దింపిందని తెలిపింది. 2022 ఫిబ్రవరి 24 వ తేదీన ఉక్రెయిన్‌పై సైనిక చర్యకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆదేశించిన సమయంలో అప్పుడు ప్రధానిగా ఉన్న ఇమ్రాన్ ఖాన్ రష్యాలో పర్యటించినట్లు పాక్ తెలిపింది. మరోవైపు.. బీబీసీ ఉర్దూ ఇచ్చిన నివేదిక ప్రకారం.. అమెరికా కేంద్రంగా పనిచేసే గ్లోబల్ మిలిటరీ కంపెనీకి 232 మిలియన్ డాలర్లు అంటే మన కరెన్సీలో రూ.2 వేల కోట్ల విలువైన కాంట్రాక్టు లభించిందని తెలిపింది. ఇక నార్త్‌రోప్ గ్రుమ్మన్‌తో 131 మిలియన్ డాలర్లు అంటే రూ.వెయ్యి కోట్ల విలువైన మరో ఒప్పందంపై పాక్ సంతకం చేసిందని తెలుస్తోం ది. ఈ ఒప్పందాల గడువు అక్టోబర్ 2023 అంటే గత నెలతో ముగిసింద ని బీబీసీ ఉర్దూ నివేదికలో వెల్లడైంది. నూర్ ఖాన్ ఎయిర్ బేస్ నుంచి ఐదుసార్లు రావల్పిండిలో ల్యాండ్ అయిన బ్రిటిష్ మిలటరీ కార్గో విమానంలో ఆ ఆయుధాలను సరఫరా చేశారని ఈ నివేదికలో ఆరోపణలు ఉన్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో పాకిస్థాన్ ఆయుధాల ఎగుమతులు 3 వేల శాతం పెరిగాయని స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్ డేటా కూడా ప్రకటించిందని బీబీసీ ఉర్దూ సాక్ష్యాలను కూడా వెల్లడించింది. పాకిస్తాన్ 2021-22లో 13 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.100 కోట్ల విలువైన ఆయుధాలను ఎగుమతి చేయగా.. 2022-23 లో 415 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.3500 కోట్లకు చేరుకున్నాయని పేర్కొంది.

ఉత్తేజిత దినపత్రిక

# దుర్గాదేవి... ఆదిపరాశక్తి



సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్

సి.బెళగల్ మండలంలో దసరా ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మంగళవారం సి.బెళగల్ మండలంలోని కొత్త బస్టాండ్ ఆవరణంలోని ఈశ్వరాలయంలో, పాత బస్టాండ్ ఆవరణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో కొలువైన అమ్మవార్లు దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. పూజారి సుదర్శనమాచార్యులు, నరహరి ఆధ్వర్యంలో అమ్మవార్లకు కుంకుమార్చన, పంచామృతాభిషేకం పూజలు నిర్వహించారు. అలాగే పోలకల్ కొత్త బస్టాండ్ ఆవరణంలో మరియు సంత బజార్ ఆవరణంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించారు.

# పిడుగుపాటుకు ఎద్దు మృత్యువాత

సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ సెప్టెంబర్ 30



సి.బెళగల్ మండలం పోలకల్ గ్రామంలో సోమవారం రాత్రి ఉరుములు, మెరుపుల వర్షంతో పిడుగుపడి ఓ ఎద్దు మృత్యువాత పడింది. మరొక ఎద్దు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు పోలకల్ గ్రామానికి చెందిన రైతు ఈరపోగు రంగన్న తన రెండు ఎద్లను వర్షం కురుస్తుందని రాత్రి 11 గంటల సమయంలో మేత వేసి పశువుల పాకలో కట్టేశారు. ఉరుములు, మెరుపులతో పెద్ద శబ్దంతో ఎద్ల సమీపంలో పిడుగు పడింది. ఈ ప్రమాదంలో ఒక ఎద్దు అక్కడికక్కడే మృత్యువాత పడింది. మరొక ఎద్దు తృటిలో ప్రాణాపాయం తప్పించుకుంది. కాగా మృత్యువాత పడిన ఎద్దు విలువ సుమారు 60 వేల రూపాయలు ఉంటుందని రంగన్న తెలిపారు. మంగళవారం ఉదయం పోలకల్ స్థానిక పశు వైద్యులు డాక్టర్ రిచర్డ్ మృతి చెందిన ఎద్దుకు పంచనామ నిర్వహించారు. పేద కుటుంబానికి చెందిన రైతు రంగన్నకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని స్థానికులు తెలిపారు.

# గోనెగండ్ల మండలం గంజాహళ్లి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే బి వి







కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి

గోనెగండ్ల సెప్టెంబర్ 30 మంగళవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండలం గంజహల్లి గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి ఆయన శ్రీశ్రీ బడేసాహెబ్ తాత దర్గాను దర్శించుకున్నారు. అనంతరం గ్రామస్థులతో సమావేశం నిర్వహించి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కల్పించారు. డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్ధ్య నిర్వహణ, సీసీ రోడ్లు వంటి మౌలిక వసతులు మెరుగుపర్చడంతో పాటు ఊరి చెరువు నీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పత్తిని పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ కార్యకర్తలతో సమావేశమై పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు.

# శ్రీ శ్రీ శ్రీవెంకన్ననుదర్శించుకున్న ఎమ్మెల్యే కుటుంబం

ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 30:

విజయదశమి శరన్నవరాత్రుల సందర్భంగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య కుటుంబ సమేత తిరుమల శ్రీ వెంకన్నను మంగళవారం దర్శించుకుని శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులను వేద పండితుల ద్వారా స్వీకరించారు.



# ఎమ్మిగనూరులో టెక్స్టైల్ పార్కు స్థానంలో చేనేత పార్కు నిర్మించాలి.

## సిపిఎం జిల్లా కార్యదర్శి డి. గౌస్ దేశాయ్

ఎమ్మిగనూరు : సెప్టెంబర్ 30



కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం శాశ్వత సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తి ఉద్యమాలు చేపడతామని సిపిఎం జిల్లా కార్యదర్శి డి. గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు . మంగళవారం స్థానిక సుందరయ్య భవన్లో సురేష్ అధ్యక్షతన ప్రాంతీయ కమిటీ సమావేశం నిర్వహించారు.అందులో భాగంగా సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, సిపిఎం ఎమ్మిగనూరు కార్యదర్శి పి. గోవిందు మాట్లాడుతూ ఎమ్మిగనూరు ప్రాంతంలో అత్యధిక చేనేత కార్మికులు ఉపాధిని కోల్పోయి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు . ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎమ్మిగనూరులో టెక్స్టైల్ పార్కు నిర్మాణానికి పథకాలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం వస్తుందని అన్నారు. ఎమ్మిగనూరులో కేవలం టెక్స్టైల్ పార్కు వల్ల స్థానిక ఎమ్మిగనూరు పట్టణ చేనేత కార్మికులకు ఉపాధి ఏమాత్రం దొరుకుతుందో ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు.స్థానిక శాసనసభ్యులు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఇటీవల జరిగిన శాసనసభలో ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు మీడియా ద్వారా ప్రచురిత మైందని తెలిసింది. ఎమ్మిగనూరు టెక్స్టైల్ పార్కు స్థానంలో చేనేతలకు ఎక్కువ ఉపాధి కల్పించే చేనేత పార్కును ఏర్పాటు చేయడం వల్ల స్థానిక చేనేత కార్మికులకు ఉపాధి దొరికే అవకాశం ఉందని పేర్కొన్నారు. టెక్స్టైల్ పార్కు వల్ల పవర్ మగ్గాలు తక్కువమంది చేనేత కార్మికులకు మాత్రమే పని కల్పించే అవకాశం ఉందని అంటున్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ఎమ్మిగనూరు టెక్స్టైల్ పార్కు ను శంకుస్థాపన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇటీవల మంత్రులు స్థానిక ఎమ్మెల్యే మరోసారి భూమి పూజ నిర్వహించారని తెలిపారు. ఈ టెక్స్టైల్ పార్కు పూర్తి ప్రతిపాదనలను స్థానిక ప్రజలకు తెలియజేయాలని కోరారు. స్థానిక చేనేత కార్మికుల ఉపాధిని పెంచే పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు చేనేత పార్కుకు విధి విధానాలు రూపొందించి బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మిగనూరు పట్టణంలో 40 శాతం చేనేత కార్మిక జనాభా ఉన్నదని, అయితే గతంలో కోపరేటివ్ వ్యవస్థ బలంగా ఉండి శ్రీ మాచాని సోమప్ప గారి హయాంలో చేనేత కార్మికులకు ఉపాధి, చేనేతలకు ఇల్లు కేటాయించారని తెలిపారు. అయితే ఎమ్మిగనూరు చేనేత కోఆపరేటివ్ సొసైటీ నిధుల కొరత వల్ల నిర్వీర్యమైందని ఆరోపించారు. ప్రస్తుతం ఎమ్మిగనూరులో రేషన్ మగ్గాలపై పట్టు చీరలు పట్టు పంచలు పట్టు వస్త్రాలు తయారు చేస్తున్నారని అన్నారు ఇక్కడ కనీసం చేనేత వస్త్రాలకు అవసరమైన ముడి సరుకులు డైరెక్ట్ గా చేనేత కార్మికునికి అందించాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికుడు నేసిన పట్టు వస్త్రాలకు ఎమ్మిగనూరు పట్టణంలో ఎక్స్పోర్ట్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని కోరారు. దీనివల్ల పట్టు వస్త్రాలు నేసిన చేనేత కార్మికుడు ఉపాధిని పొంది తను నేసిన పట్టు వస్త్రాలను మార్కెట్లో డైరెక్టుగా అమ్ముకోవడం వల్ల ఆర్థికంగా అభివృద్ధి చెందుతాడని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం స్థానిక శాసనసభ్యులు పట్టుదలతో ఎమ్మిగనూరు చేనేత కార్మికులను దృష్టిలో పెట్టుకొని చేనేత పార్కుకు అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హనుమంతు,రాముడు, లక్ష్మీ నరసయ్య, సురేష్, రమేష్, అబ్దుల్లా, చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిబిఎల్ యూకే ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ సెప్టెంబర్ 30



సి.బెళగల్ మండలం బురాన్ దొడ్డి గ్రామంలో మంగళవారం శ్రీ గొల్ల బుడ్డన్న గారి లక్ష్మమ్మ ఉదయ్ కుమార్ స్మారక సేవ సంస్థ ఆధ్వర్యంలో 2025 డీఎస్సీలో ఎంపికైన 46 నూతన ఉపాధ్యాయులకు అభినందన కార్యక్రమం నిర్వహించి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి సి.బెళగల్ మండల విద్యాశాఖ అధికారి ఆదాం భాష ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సి.బెళగల్ మండలం నుంచి 46 మంది నూతన ఉపాధ్యాయులుగా ఎంపికవ్వడం శుభ సూచకమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఎన్నికైన ఉపాధ్యాయులు తన వంతు కృషిగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతమైన విద్యనందించాలని నూతన ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం జిబిఎల్ యూకే ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ శ్రీరాములు మాట్లాడుతూ కష్టపడితే ఏదైనా సాధించవచ్చని, నూతన ఉపాధ్యాయులందరూ సి.బెళగల్ మండల పేరును నిలబెట్టేలా విద్యార్థులకు విద్యను బోధించాలని తెలిపారు. అలాగే జిబిఎల్ యూకె ట్రస్ట్ తరపున త్వరలోనే ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులందరికీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆదాం భాష, బురాన్ దొడ్డి ప్రధానోపాధ్యాయులు హకీం భాష,జిబిఎల్ యూకే మేనేజింగ్ ట్రస్ట్ విజయ రాముడు, గౌరవ అధ్యక్షులు డాక్టర్ శ్రీరాములు, ముఖ్య కార్యనిర్వహకులు చంద్రశేఖర్ యాదవ్, అధ్యక్షులు తరుణ్ కుమార్, ఉపాధ్యక్షులు రామచంద్రుడు, కోశాధికారి వీరకుమార్, కార్యదర్శి ప్రహల్లాదుడు, శ్రీనివాసులు, పరంధాముడు, రామచంద్రుడు, జయరాముడు తదితరులు పాల్గొన్నారు.నూతన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న జిబిఎల్ యుకె ట్రస్ట్ సభ్యులు

# ఏపీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్గా జి.నాగముని ప్రమాణ స్వీకారం

ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 30 :



విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని, బైరాపురం గ్రామానికి చెందిన ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ %ు% న్యాయవాది- జి.నాగముని తో ఏపీఈడబ్ల్యూఐడిసి ఎండి-దీవన్ రెడ్డి, చైర్మన్ - ఎస్.రాజశేఖర్ లు ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.

అదే విధంగా వీరు జి.నాగమునితో పాటు 14 మంది డైరెక్టర్లను కూడా ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీఈడబ్ల్యూఐడీసీ ఎండి-దీవన్ రెడ్డి, చైర్మన్-ఎస్.రాజశేఖర్ లు అందరు డైరెక్టర్లకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసి, విద్యాశాఖ అభివృద్ధికి కలిసి వెలిసి ప్రగతి పథంలో నడిపిద్దామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ %ు% ఏపీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్- జి.నాగముని మాట్లాడుతూ నామీద నమ్మకం ఉంచి నాకు ఈ అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర ఐటీ %ు% విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు, రాష్ట్ర మంత్రులకు,





ఎమ్మెల్యేలకు, ఎంపీలకు, పాణ్యం నియోజవర్గం ఎమ్మెల్యే గౌరు.చరిత రెడ్డి, నందికొట్కూరు నియోజవర్గం ఇంచార్జ్ గౌరు.వెంకట్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాంద్ర.శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, తెలుగుదేశం పార్టీ కర్నూలు, నంద్యాల జిల్లాల అధ్యక్షులకు, రాష్ట్ర, జిల్లా, నియోజవర్గ నాయకులకు, కార్యకర్తలకు, జిల్లా న్యాయవాదుల సంఘం నాయకులకు, ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం విజయవాడలో ఏపీఈడబ్ల్యూఐడిసి డైరెక్టర్ జి.నాగముని ప్రమాణ స్వీకారోత్సవంలో బంధువులు, రాజకీయ పార్టీ నాయకులు కర్నూలు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్-పెరుగు పురుషోత్తం రెడ్డి, నాగిరెడ్డి, ప్రభాకర్ యాదవ్, కుటుంబ సభ్యులు- జి.నాగముని భార్య- జి.సుజాత, కుమారుడు కనకరాజు, కుమార్తెలు- జి.వేదమణి, జి.భారతి, మా అక్కలు సుబ్బమ్మ, చెన్నమ్మ, ఎద్దుల.సరోజమ్మ. సుబ్బమ్మ, సువర్ణమ్మ, టిడిపి నాయకులు, కార్యకర్తలు రవికుమార్, జలీల్ భాషా, లక్ష్మన్న, హుస్సేనప్ప, గోవిందు, వెంకట చలపతి, జగదీష్ కుమార్, సుబ్బరాయుడు, బాలన్న, చరణ్, రమణ, ధర్మపతి, డ్రైవర్ అంజి తదితరులు పాల్గొని, డైరెక్టర్-జి.నాగమునికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

# విజయదశమి ఏర్పాట్లను పరిశీలన

**మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి,టౌన్ ఎస్ఐ చంద్రశేఖర్**

ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 30:

విజయదశమి పర్వదినం సందర్భంగా నందికొట్కూరు పట్టణంలోని ఆత్మ కూరు రోడ్లో ఉన్న జమ్మి చెట్టు వద్ద మంగళవారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శమీ వృక్ష దర్శనానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి మరియు పట్టణ ఎస్సై చంద్రశేఖర్ లు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మున్సిపల్ చైర్మన్ విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ, ధర్మంపై అధర్మంపై విజయాన్ని సూచించే ఈ పర్వదినం ప్రతి ఇంటికి ఆనందం, ఐశ్వర్యం చేకూర్చాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ పట్టణ ప్రజలు విజయదశమిని ప్రశాంతమైన వాతావరణం జరుపుకోవాలని విజయదశమి విజయవంతంగా పూర్తి చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బద్దుల శ్రీకాంత్ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక



















## ప్రైస్ బ్యాండ్ ఖరారు..



దిగ్గజ ఫైనాన్షియల్ సంస్థ ముత్తూట్ మైక్రో ఫిన్ కార్ప్ ఐపీఓ వచ్చే వారమే ప్రారంభం కానుంది. ఈ క్రమంలో షేర్ల ప్రైస్ బ్యాంక్ ఖరారు చేసింది కంపెనీ. ఒక్కో షేరు ధరల శ్రేణి రూ.277- 291 మధ్య నిర్ణయించింది. ఈ ఐపీఓ పూర్తి వివరాలు ఇప్పుడే తెలుసుకోండి.

ప్రముఖ ఫైనాన్స్ సంస్థ ముత్తూట్ మైక్రోఫిన్ ఐపీఓ వచ్చే వారమే అందుబాటులోకి రానుంది. ఈ క్రమంలోనే ఐపీఓ షేర్ల ప్రైస్ బ్యాండ్ ఖరారు చేసింది ముత్తూట్ సంస్థ. రూ. 10 ఫేస్ వాల్యూ కలిగిన ఒక్కో ఈక్విటీ షేర్‌కి రూ. 277- 291 మధ్య ధరల శ్రేణి ఉండనుందని తెలిపింది. ముత్తూట్ మైక్రోఫిన్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ డిసెంబర్ 18వ తేదీ సోమవారం రోజున ప్రారంభమై డిసెంబర్ 20వ తేదీ బుధవారంతో ముగుస్తుంది. ముత్తూట్ మైక్రోఫిన్ ఐపీఓ కోసం యాంకర్ ఇన్వెస్టర్లకు కేటాయింపు డిసెంబర్ 15న జరగనుంది.

ముత్తూట్ మైక్రోఫిన్ ఐపీఓ ఫ్లోర్ ధర ఈక్విటీ షేర్ల ఫేస్ వాల్యూ కంటే 27.70 రెట్లు అధికం. క్యాప్ ధర ఈక్విటీ షేర్ల ఫేస్ వాల్యూ కంటే 29.10 రెట్లు ఎక్కువ ఉంది. 2023 ఆర్థిక ఏడాదిలో డిల్యూటెడ్ ఈపీఎస్ ఆధారంగా ప్రైస్-టు-ఎర్నింగ్స్ రేషియో హయ్యర్ ఎండ్ 24.96 రెట్లు ఎక్కువగా ఉంది. ప్రైస్ బ్యాండ్ దిగువ ముగింపులో 23.76 రెట్లు ఎక్కువ. ముత్తూట్ మైక్రోఫన్ ఐపీఓ లాట్ లో మొత్తం 51 ఈక్విటీ షేర్లు ఉంటాయి. అంటే కనీసం 51 షేర్లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

డిసెంబర్ 26న లిస్టింగ్? ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్ ఐపీఓ పబ్లిక్ ఇష్యూలో 50 శాతం కంటే ఎక్కువ షేర్లను క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారులకు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15 శాతం కంటే తక్కువ కాకుండా, రిటైల్ ఇన్వెస్టర్ల కోసం 35 శాతం కంటే తక్కువ కాకుండా రిజర్వ్ చేసింది. ఉద్యోగి రిజర్వేషన్ పోర్షన్‌లో వేలం వేసిన అర్హులైన ఉద్యోగులకు ఒక్కో ఈక్విటీ షేర్‌కు రూ. 14 తగ్గింపు అందిస్తోంది. ఐఫీఓ షేర్ల కేటాయింపు డిసెంబర్ 21వ తేదీ గురువారం ఉండనుంది. డిసెంబర్ 22న రీఫండ్ ప్రారంభమవుతుంది. రిఫండ్ తర్వాత అదే రోజున షేర్ హెూల్డర్ల డీమ్యాట్ ఖాతాలో షేర్లు జమవుతాయి. ముత్తూట్ ఐపీఓ షేర్లు డిసెంబర్ 26న బీఎస్ఈ, ఎన్ఎస్ఈలో లిస్ట్ అయ్యే అవకాశం ఉంది.

ముత్తూట్ మైక్రోఫిన్ వివరాలు

ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్ ఐపీఓ రూ. 760 కోట్లు సమీకరించనుంది. తాజా షేర్ల ఇష్యూ, ప్రమోటర్, ఇతరుల ద్వారా రూ. 10 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్ రూ. 200 కోట్ల వరకు ఉంటుంది. ప్రాస్పెక్టస్ రెడ్ హెర్రింగ్ ప్రకారం ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్ ఐపీఓ పరిమాణం మొత్తంగా రూ. 960 కోట్లు. ఈ ఇష్యూ ద్వారా వచ్చే నికర ఆదాయాన్ని ఉపయోగించి భవిష్యత్ మూలధన అవసరాలను తీర్చడానికి కంపెనీ తన మూలధనాన్ని పెంచుకోవాలని భావిస్తోంది. ముత్తూట్ మైక్రోఫిన్ ఐపీఓ గ్రే మార్కెట్ ప్రీమియం ధర బుధవారం ట్రేడింగ్ లో రూ. 130 గా ఉంది. ఐపీఓ షేరు ధర రూ. 130 ప్రీమియంతో లిస్ట్ అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. దీన్ని పరిగణనలోకి తీసుకుంటే ముత్తూట్ మైక్రోఫిన్ షేరు రూ. 421 వద్ద లిస్ట్ అయ్యే అవకాశముంది.

## మీ బ్యాంక్ ఖాతాకు నామినీ పేరు ఇచ్చారా?

మీకు బ్యాంకు ఖాతా ఉందా? అయితే వెంటనే మీరు నామినీ పేరు యాడ్ చేసుకోవడం మంచిది. బ్యాంకులు సైతం దీనిపై అవగాహన కల్పిస్తున్నాయి. అయితే బ్యాంక్ అకౌంట్‌కి నామినీ ఎందుకు అవసరం? నామినీ పేరు చేర్చకపోతే ఎలాంటి నష్టాలు ఉంటాయి? ఖాతాదారుడి వారసులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఎలాంటి ఆర్థిక లావాదేవీలు నిర్వహించాలన్నా బ్యాంక్ అకౌంట్ అనేది కీలకం. వచ్చే ఆదాయం, చేసే ఖర్చులు.. అన్నిటికీ పొదుపు ఖాతా అవసరమే. ఉద్యోగుల జీతం, పెన్షనర్ల పింఛను, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అన్నీ పొదుపు ఖాతాకే చేరతాయి. ఈ రోజుల్లో ప్రతీ ఒక్కరికీ సేవింగ్స్ అకౌంట్ ఉండడం అవసరం. అలాగే అంతే ముఖ్యంగా నామినీని యాడ్ చేయడం అవసరమే అంటున్నారు ఆర్థిక నిపుణులు. మరి నామినీ ఎందుకు అవసరం? చేయకపోతే ఏమవుతుంది? ఎలాంటి నష్టాలు ఉంటాయి అనే విషయాలను తెలుసుకుందాం.

నామినీని ఎందుకు నియమిస్తారు? ఖాతాదారుడు అనుకోకుండా మరణిస్తే ఖాతాలోని డబ్బులను ఎవరికి అందజేయాలో తెలియజేయడమే నామినేషన్. బ్యాంక్ అకౌంట్ కు నామినీని జత చేసినట్లయితే ఎలాంటి కోర్టు ఆర్డర్, వారసత్వ ధ్రువీకరణ పత్రం (లీగర్ హెయిర్ సర్టిఫికేట్) లేదా అడ్మినిస్ట్రేషన్ లెటర్ వంటివి అవసరం లేకుండా ఖాతాలోని నిధులను ఖాతాదారుడు నామినీగా నియమించిన వ్యక్తికి బదిలీ చేస్తాయి. ఒక వేళ ఖాతాదురుడు నామినీ నియమించకుండానే మరణిస్తే చట్టబద్ధమైన వారసులు కోర్టు నుంచి



వారసత్వ ధ్రువీకరణ పత్రాన్ని పొందాల్సి ఉంటుంది. అప్పటి వరకు ఖాతాలోని డబ్బులను కుటుంబ సభ్యులు కూడా తీసుకోవడం సాధ్యం కాదు. వారసత్వ ధ్రువీకరణ పత్రానికి ఎంత ఖర్చు చేయాల్సి వస్తుంది? ఖాతాదారుడు నామినీ యాడ్ చేయని సందర్భంలో అకౌంట్‌లోని డబ్బులు తీసుకునేందుకు కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కోర్టు నుంచి లీగల్ హెయిర్ సర్టిఫికేట్ తెచ్చుకోవాలి. ఇందుకు చాలా ఖర్చు చేయాల్సి రావచ్చు. లీగల్ హెయిర్ సర్టిఫికేట్ పొందడం, అఫిడవిట్లు సమర్పించడం, దిన పత్రికల్లో నోటీసులు పబ్లిష్ చేయించడం వంటివి చేయాలి. వివాదస్పద కేసుల్లో ప్రొబేట్ పొందేందుకు రూ. 8 వేల నుంచి రూ. 12 వేల వరకు ఖర్చు చేయాల్సి రావచ్చు. కచ్చితంగా లీగల్ ధ్రువీకరణ పత్రం కావాల్సి వచ్చిన సందర్భంలో ఆ ఖర్చు రూ. 50 వేల వరకు చేరే అవకాశమూ ఉంటుంది. అలాగే ఆస్తులు విలువ పై 4 శాతం కోర్టు ఫీజులుగా చెల్లించాల్సి వస్తుంది.

నామినీగా ఎవరిని నియమించాలి?

చాలా సందర్భాల్లో ఖాతాదారుని చట్టపరమైన వారసుడినే నామినీగా నియమిస్తారు. అయితే, ఇది అన్ని సందర్భాలలో ఒకేలా ఉండకపోవచ్చు. నామినీ, ఖాతాదారుని నిధులకు ట్రస్టీగా మాత్రమే వ్యవహరిస్తారు. చట్టబద్ధమైన వారసులు వాటిని చట్టబద్ధంగా క్లెయిమ్ చేసే వరకు ఆ నిధులకు అతను లేదా ఆమె సంరక్షకుడుగా ఉంటారు. అందుచేత చట్టబద్ధమైన వారసులనే నామినీగా నియమించాల్సి ఉంటుంది.

## ఏడాది తిరగకముందే రెట్టింపు లాభాలు..

భారత స్టాక్ మార్కెట్ సూచీలు ఇటీవలి కాలంలో రికార్డు గరిష్టాలకు చేరిన సంగతి తెలిసిందే. సెన్సెక్స్ 70 వేల మార్కును కూడా తాకింది. అయితే ఇప్పుడు మాత్రం వరుసగా రెండు సెషన్లలో ఒడుదొడుకులకు లోనయ్యాయి. అయినా కొన్ని స్టాక్స్ ఈ సమయం లోనూ మంచి రిటర్న్స్ ఇస్తుండటం విశేషం. స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేస్తున్నారా? మార్కెట్లపై మంచి అవగాహన ఉన్నప్పుడు ఆర్థిక నిపుణుల సలహా తీసుకొని పెట్టుబడులు పెట్టడం ఉత్తమమైన మార్గం. స్టాక్ మార్కెట్లలో రిస్క్ ఉంటుంది. రిస్క్‌కు లోబడే పెట్టుబడులు పెడుతుండాలి. అవగాహన లేకుండా ఏదో తొందరలో ఇన్వెస్ట్ చేస్తే మాత్రం పెద్ద మొత్తంలో మోసపోయే ప్రమాదం ఉంటుంది. దీనిని గుర్తుంచుకోవా లి. ఇటీవలి కాలంలో స్టాక్ మార్కెట్ సూచీలు రికార్డు గరిష్టాలకు చేరుతున్న క్రమంలో కొత్తగా ఇన్వెస్ట్ చేసే వారి సంఖ్య కూడా పెరుగుతోంది. దీంతో డీమ్యాట్ అకౌంట్లు విరివిగా తెరుస్తున్నారు. ఈ ఏడాది స్టాక్ మార్కెట్లకు కలిసొచ్చిందనే చెప్పాలి. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ రికార్డు గరిష్టాలకు చేరాయి. ఈ డిసెంబర్ నెలలో తొలి వారంలో వరుసగా పెరుగుకుంటూ సెన్సెక్స్ ఒక దశలో 70 వేల మార్కును, నిఫ్టీ 21 వేల మార్కును కూడా అధిగమించింది. అయితే ఇప్పుడు 2 రోజుల వ్యవధిలో నష్టపోతున్నాయి. అయినా ఈ నష్టాలతో సంబంధం లేకుండా ఒక స్టాక్ దూసుకెళ్తోంది.




అదే ఆన్మోల్ ఇండియా లిమిటెడ్. ఈ స్టాక్ ఇవాళ మార్కెట్లు నష్టపోతున్నప్పటికీ లాభాల్లో ఉంది. షార్ట్ టర్మ్‌లో మంచి లాభాలు అందించింది. 6 నెలల్లో 30 శాతానికిపైగా రిటర్న్స్ అందించిన ఈ షేరు ఈ ఏడాదిలో ఇప్పటి వరకు చూసుకుంటే ఏకంగా 115 శాతం పెరిగింది. అంటే ఈ సంవత్సరం ఆరంభంలో ఈ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెట్టినట్లయితే ఇప్పుడు వారి సంపద ఏకంగా రూ. 2.15 లక్షలకు చేరేది. ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 365.10 కోట్లుగా ఉంది. ప్రస్తుతం రూ. 64.15 దగ్గర ఈ స్టాక్ ధర ఉంది. 52 వారాల గరిష్ట విలువ రూ. 66 కాగా.. కనిష్ట విలువ రూ. 26.88గా ఉంది. 2023లో ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రిటర్న్స్ అందించిన స్టాక్స్‌లో ఆన్మోల్ షేరు ఒకటిగా చెప్పొచ్చు. ఈ కోల్ అండ్ మెటల్లాజికల్ కోక్ సప్లయర్ అండ్ ఇంపోర్టర్ కంపెనీ స్టాక్ ఈ క్రమంలో ఏడాది వ్యవధిలోనే రూ. 30 నుంచి రూ. 64.25కు చేరింది. ఇప్పుడు ఈ స్టాక్ రానున్న రోజుల్లో కూడా ముందుకు దూసుకెళ్లనున్నట్లు అంచనాలు ఉన్నాయి. లాంగ్ టర్మ్‌లో ఈ షేరు ధర రూ. 87కు చేరొచ్చని ప్రాఫిట్‌మార్ట్ సెక్యూరిటీస్ అంచనా వేసింది. అంటే ప్రస్తుత ధరతో పోలిస్తే మరో 35 శాతం ఎగబాకుతుందని అంచనా వేస్తున్నారు నిపుణులు. అయితే మార్కెట్లలో పెట్టుబడులు రిస్క్‌కు లోబడి ఉంటాయి కాబట్టి.. ఇన్వెస్ట్ చేసేముందు నిపుణుల సలహా తీసుకోవాలి.

## ఐటీఆర్ డెడ్‌లైన్ మిస్సయ్యారా?

గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అంటే 2022-23 ఆర్థిక సంవత్సరం లేదా 2023-24 మదింపు సంవత్సరం ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసేందుకు జులై 31తోనే గడువు ముగిసిందన్న సంగతి తెలిసిందే. అయితే అప్పటిలోగా రిటర్న్స్ చాలా మంది సమర్పించలేకపోయారు. దీనికి చాలా కారణాలే ఉన్నాయి. అయితే దీని గురించి చింతించాల్సిన పని లేదు. ఇప్పటికీ ఐటీ రిటర్న్స్ దాఖలు చేయొచ్చు. దీనిని ఆలస్య రుసుముల కింద పరిగణించి ఫైన్ విధిస్తారు. దీనినే బిలేటెడ్ ఐటీఆర్ అని పిలుస్తారు. ఇన్‌కం టాక్స్ చట్టంలోని 234కింద ఈ లేట్ ఫీ చెల్లించాల్సి ఉంటుంది. కింద ఆలస్య రుసుం చెల్లించి డిసెంబర్ 31 వరకు రిటర్న్స్ దాఖలు చేసేందుకు ఆదాయపు పన్ను విభాగం వెసులుబాటు కల్పిస్తుంది. వార్షిక ఆదాయం రూ. 5 లక్షల లోపు ఉన్న వారు రూ.1000, రూ. 5 లక్షల కంటే ఎక్కువ ఉన్న వారు రూ. 5 వేలు చెల్లించాలి. ఒకవేళ పన్ను చెల్లించాల్సి ఉంటే.. అదనంగా నెలకు ఒక శాతం వడ్డీ వసూలు చేస్తారు. దీర్ఘకాలిక మూలధన నష్టాలు ఉన్నవారు.. వీటిని వచ్చే ఏడాదికి బదిలీ చేసుకునే వీలు ఉండదు. టాక్స్ పరిధిలోకి రాని వారు ఎలాంటి రుసుములూ లేకుండా రిటర్న్స్ దాఖలు చేయొచ్చు. లేట్‌గా ఐటీఆర్ దాఖలుకు ముందే ఆలస్య రుసుం చెల్లించాల్సి ఉంటుంది. చలాన్ నంబర్ 280ని ఉపయోగించి పేమెంట్ చేయాలి. బ్యాంకులో కూడా ఆలస్య రుసుము చెల్లించొచ్చు. 2017-18 ఆర్థిక సంవత్సరం నుంచి ఆలస్య రుసుము ప్రవేశపెట్టారు. జులై 31- డిసెంబర్ 31 మధ్య అయితే రూ. 5 వేలు, తర్వాత మార్చి 31 వరకు రూ .10 వేలు జరిమానాతో లేట్ ఐటీఆర్ సమర్పించేందుకు అప్పట్లో అవకాశం ఇచ్చేవారు. 2021 బడ్జెట్ 2021లో ఈ రూల్ మారుస్తూ సెక్షన్ 234 లో సవరణలు చేశారు.

## ఇజ్రాయేల్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది..

గత రెండు నెలలుగా గాజాలో ఇజ్రాయేల్ జరుపుతోన్న దాడుల్లో ఇప్పటి వరకూ 18 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. బాంబు దాడులతో కూలిన భవనాల శిథిలాల కిందే మరెంతో మంది చిక్కుకుపోయారు. వారి ఆచూకీ తెలియడం లేదు. మొత్తం 23 లక్షల మంది గాజా వాసుల్లో 80 శాతం ఇళ్లను వదిలేసి ప్రాణ భయంతో వలస వెళ్లారు. ఆరోగ్య, ఆహార వ్యవస్థలు కుప్పకూలాయి. ఇజ్రాయేల్ విచక్షణారహితంగా సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకూ దాడులను కొనసాగించింది. ఇజ్రాయేల్-హమాస్ మధ్య రెండు నెలలుగా సాగుతోన్న యుద్ధం విషయంలో అమెరికా స్వరం మారింది. ఆ దేశ ప్రధాన మంత్రి బెంజిమిన్ నెతన్యాహును.. అగ్రరాజ్యాధినేత జో బైడెన్ కఠిన పదజాలంతో హెచ్చరించారు. ఇజ్రాయేల్‌కు ప్రస్తుతం అమెరికా, ఐరోపా సమాఖ్య సహా అంతర్జాతీయంగా మద్దతు ఉందని.. కానీ, క్రమంగా దానిని కోల్పోవడం మొదలైందని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా, గాజాలో విచక్షణా రహితంగా చేస్తున్న దాడులే దీనికి ప్రధాన కారణమని బైడెన్ పేర్కొన్నారు. అమెరికా రాజధాని నగరం వాషింగ్టన్ డీసీలో జరిగిన ఓ కార్యక్రమంలో బైడెన్ ఈ వ్యాఖ్యలు చేశారు. దీర్ఘకాలిక పరిష్కారానికి నెతన్యాహు ప్రభుత్వం అడ్డుపుల్ల వేస్తోందని ఆయన



విమర్శించారు. అక్టోబరు 7 నాటి క్రూరత్వానికి ప్రతిస్పందనగా ఇజ్రాయేల్‌కు మద్దతు ఇవ్వాల్సిన అవసరాన్ని ఆయన పునరుద్ఘాటించారు. అయినప్పటికీ, అమాయక పాలస్తీనియన్లను రక్షించడం ప్రాముఖ్యతను కూడా బైడెన్ నొక్కి చెప్పారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో మిత్రరాజ్యాల చర్యలతో ప్రస్తుత పరిస్థితిని నెతన్యాహు పోల్చడంపై బైడెన్ కౌంటర్ ఇచ్చారు. అమెరికా అధ్యక్షుడు మాట్లాడుతూ యుద్ధం తర్వాత అంతర్జాతీయ సంస్థలు మళ్లీ అలా జరగకుండా చూసేందుకు ఏర్పాటు చేశాయన్నారు. 9/11 దాడుల తర్వాత అమెరికా గతంలో చేసిన తప్పులను కూడా అతను అంగీకరించారు. "నెతన్యాహు నాకు మంచి మిత్రుడు.. కానీ, ప్రభుత్వంతో సహా ఆయన మారాల్సిన అవసరం ఉంది.. ఆయన ఓ నిర్ణయం తీసుకోవడాన్ని అక్కడి ప్రస్తుత అతివాద సంకీర్ణ ప్రభుత్వం కఠినంగా మార్చేసింది.. కొన్ని అంశాలను బీబీ (నెతన్యాహు నిక్‌నేమ్) అర్థం చేసుకొంటాడని నేను భావిస్తున్నాను. కానీ, ఆయన క్యాబినెట్, జాతీయ భద్రత మంత్రి బెన్ గ్విర్ ఎంత వరకు అర్థం చేసుకొంటారో చెప్పలేను.. ఆయనతో ఇప్పటికే పలు మార్లు మాట్లాడాను. ఇజ్రాయేల్ రక్షణ బాధ్యత అమెరికాతో ముడిపడి ఉంది. కానీ, ఆ దేశానికి ఐరోపా, ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు మద్దతు ఉంది.. కానీ, గాజాలో విచక్షణా రహిత బాంబింగ్ వల్ల ప్రస్తుతం వారు మద్దతు కోల్పోవ దం మొదలైంది' అని వ్యాఖ్యానించారు. అంతేకాదు, 9/11 దాడుల అనంతర పరిణామాల నుంచి ఇజ్రాయేల్ పెద్దగా పాఠాలు నేర్చుకోలేదని బైడెన్ అభిప్రాయపడ్డారు. తాజా వ్యాఖ్యలతో జో బైడెన్, నెతన్యాహు మధ్య అభిప్రాయ భేదాలు మరోసారి బయటపడ్డాయి. ఇదే సమయంలో అమెరికా ప్రతిపాదించిన యుద్ధానంతర ప్రణాళికను నెతన్యాహు తిరస్కరించారు. ముఖ్యంగా డెమొక్రటిక్ పార్టీకి విరాళాలు ఇచ్చే వారి నుంచి ఒత్తిడి పెరగడం బైడెన్ స్వరంలో మార్పునకు కారణమైంది. మరోవైపు ఎర్ర సముద్రంలో హౌతీ రెబల్స్ తరచూ తమ దేశ నౌకలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేయడంపై ఇజ్రాయెల్ ఆగ్రహంగా ఉంది. ఈ క్రమంలో అమెరికా చర్యలు తీసుకోక పోతే తామే రంగంలోకి దిగుతామని నెతన్యాహు హెచ్చరించారు.

## మాయమైన డైమండ్ రింగ్..

సాధారణంగా మనది చిన్న వస్తువు ఏదైనా పోతే చాలా బాధపడుతూ ఉంటాం. అదే ఖరీదైన వస్తువు పోతే పోలీసులకు కంప్లైంట్ ఇస్తాం. ఇక్కడ ఏకంగా రూ.6.7 కోట్ల విలువైన డైమండ్ రింగ్ కనిపించకుండా పోయింది. అది కూడా ఓ హెూటల్‌లో. దీంతో ఆ డైమండ్ రింగ్ ఓనర్ బాధ వర్ణణాతీతం. ఇంతకీ ఈ ఘటన ఎక్కడ జరిగింది. అసలు ఆ రింగ్ ఎక్కడికిపోయింది. పర్యాటకులు, బిజినెస్‌మెన్‌లు దేశ విదేశాల్లో పర్యటనలు చేస్తూనే ఉంటారు. అక్కడ లగ్జరీ హెూటల్‌ల లో బస చేస్తారు. అక్కడే తింటూ ఉంటారు. ఇదే విధంగా ఒక హై క్లాస్ హెూటల్‌కు వెళ్లిన విదేశీ మహిళకు ఊహించని పరిణామం ఎదురైంది. ఆమె వద్ద ఉన్న అత్యంత విలువైన డైమండ్ రింగ్ కనిపించకుండా పోయింది. దీంతో ఆ విషయాన్ని హెూటల్ యాజమాన్యా నికి ఫిర్యాదు చేయడంతో అంతా కలిసి ఆ డైమండ్ రింగ్‌ను వెతికారు. ఆ హెూటల్‌లో మొత్తం అణువణువు గాలింపు చేపట్టారు. 75 వేల యూరోలు అంటే భారత కరెన్సీలో ఆ డైమండ్ రింగ్ ధర రూ. 6.7 కోట్ల పై మాటే. దీంతో ఆ మహిళకు గుండె ఝల్లుమంది. చివరికి అంతా కలిసి ఆ డైమండ్ రింగ్‌ను పట్టుకున్నారు. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది.

మలేషియాకు చెందిన ఓ పర్యాటకురాలు పారిస్‌లోని ఫస్ట్ అరోండిస్‌మెంట్‌లోని ప్రముఖ హెూటల్ రిట్జ్‌కు వెళ్లారు. తన చేతికి ఉన్న డైమండ్ రింగ్‌ను అక్కడే ఉన్న టేబుల్‌పై పెట్టి భోజనం చేశారు. ఆ తర్వాత ఆమె ఆ ఉంగరాన్ని అక్కడే మర్చిపోయి బయటికి వెళ్లిపోయారు. అనంతరం చేతికి ఉంగరం లేదని గుర్తించి వచ్చి చూడగా.. ఆ టేబుల్‌పై డైమండ్ రింగ్ కనిపించలేదు. దీంతో ఆమె హెూటల్ యాజమాన్యానికి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన వద్ద ఉన్న 6.51 క్యారెట్ డైమండ్ రింగ్ పోయిందని చెప్పారు. దాని విలువ అక్షరాలా 75 వేల యూరోలు అని పేర్కొన్నారు. అంటే మన కరెన్సీలో రూ.6.7 కోట్లకు పైనే ఉంటుంది. అంత ఖరీదైన డైమండ్ రింగ్ కనిపించకపోవడంతో ఆ పర్యాటకురాలు శోకసంద్రంలో మునిగిపోయింది.



అయితేతన డైమండ్ రింగ్ కనిపించకుపోవడంతో ఆ పర్యాటకురాలు రిట్జ్ హెూటల్ సిబ్బందిపైనే అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. హెూటల్‌లో జరిగిన ఘటనపై వెంటనే స్పందించిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. రిట్జ్ హెూటల్ భద్రతా సిబ్బంది కూడా ఆ డైమండ్ రింగ్ వెతికే పనిలో పడ్డారు. మొత్తం గాలింపు చేపట్టిన తర్వాత చివరికి వ్యాక్యూమ్ క్లీనర్‌లో ఆ డైమండ్ రింగ్‌ను గుర్తించారు. క్లీనింగ్ సమయంలో హౌస్ కీపర్ హెూటల్ గదిని శుభ్రం చేస్తున్నప్పుడు.. ఈ డైమండ్ రింగ్ వ్యాక్యూమ్ క్లీనర్‌లోకి వెళ్లి ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు తన ఖరీదైన డైమండ్ రింగ్ దొరకడంతో ఆ పర్యాటకురాలు సంతోషం వ్యక్తం చేశారు. తన డైమండ్ రింగ్‌ను వెతికి పెట్టినందుకు హెూటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## సొరంగాల్లోనే హమాస్ దళాల జలసమాధి..

గాజాలో ఇజ్రాయేల్ మరణ మృదంగం మోగుతూనే ఉంది. వైమానిక, భూతల దాడుల్లో పలువురు ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. ప్రజల మధ్యే పోరు సాగుతుండటంతో మరణాల సంఖ్య అధికంగానే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. పౌర మరణాల్లేకుండా పోరు సాగించాలని ప్రపంచ దేశాలు సూచిస్తున్నా పరిస్థితిలో మార్పు రావడం లేదు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచీ ఇప్పటి దాకా గాజాలో 18,000 మంది పౌరులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. మరోవైపు, హమాస్ స్థావరాలను ధ్వంసం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది ఇజ్రాయేల్.

హమాస్ అంతమే లక్ష్యంగా గాజాపై గత రెండు నెలల నుంచి ఇజ్రాయేల్ సేనలు విరుచుకుపడుతున్నాయి. బందీల విడుదల కోసం వారం రోజుల పాటు కాల్పుల విరమణ ఒప్పందం ముగియడంతో ఇజ్రాయేల్ మళ్లీ దాడులను షురూ చేసింది. హమాస్ దళాలను గాజా సొరంగాల్లోనే జలసమాధి చేసే వ్యూహాన్ని ఇజ్రాయేల్ డిఫెన్స్ ఫోర్సెస్ అమలు చేయడం ఆరంభించింది. ఇందులో భాగంగా గాజా మెట్రోగా పిలిచే హమాస్ సొరంగాల్లోకి సముద్రపు నీటిని పంపింగ్ చేస్తోంది. ఈ వ్యూహం ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని అమెరికా వర్గాలు వెల్లడించాయి.

సొరంగాల్లో పూర్తిగా నీరు నింపడానికి కొన్ని వారాల సమయం పడుతుందని అంచనావేస్తున్నారు. దీంతో హమాస్ దళాలు దాక్కున్న ఛాంబర్లు, బందీలను దాచిపెట్టిన ప్రదేశాలు, ఆయుధాగారాలు పూర్తిగా ధ్వంసమైపోతాయని భావిస్తున్నారు. కానీ, సముద్రపు నీరు కారణంగా గాజాలోని మంచి నీటి వనరులు దెబ్బతింటాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే, దీనిపై ఇజ్రాయేల్ దళాలు తక్షణమే స్పందించడానికి నిరాకరించాయి. కాగా, ఈ సొరంగాలను ధ్వంసం చేయడానికి బంకర్ విధ్వంసక బాంబులు, రసాయనాల వినియోగం, శునకాలను, రోబోలను, డ్రోన్లను పంపడం వంటి అప్షన్లను ఇజ్రాయేల్ డిఫెన్స్ ఫోర్సెస్ పరిశీలించాయి. చివరకు సముద్రపు నీటిని పంపాలని నిర్ణయించారు. ఐడీఎఫ్ చీఫ్ హెర్జీ



హల్వీ మాట్లాడుతూ.. సొరంగాలను నీటితో నింపడం మంచి వ్యూహం అని వ్యాఖ్యానించారు. అంతకు మించి వివరాలను వెల్లడించేందుకు ఆయన నిరాకరించారు. ఇప్పటికే ఐదు భారీ పంపులను గాజా స్ట్రిప్‌కు తరలించినట్లు వార్తలొస్తున్నాయి.

మరోవైపు, ఈ ప్లాన్‌ను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వ్యతిరేకించారు. 'ఆ సొరంగాల్లో బందీలెవరూ లేరనే వాదనలు ఉన్నాయి. కానీ, నేను దానిని ధ్రువీకరించలేను.. ప్రతి పౌరుడి మరణం విషాదమే. ఇజ్రాయేల్ మాటలకు చేతలకు పొంతన ఉండాలని కోరుకుంటున్నాను' అని పేర్కొన్నారు. ఇజ్రాయేల్ చర్యలతో అక్కడ భవనాల పునాదులకు సైతం ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గాజా నుంచి ఈజిప్ట్‌లోకి సొరంగాలు తవ్వడం అక్కడి స్మగ్లింగ్ ముఠాలు, వ్యాపారులకు షరా మామూలే. 2015లో గాజా స్ట్రిప్-సినాయ్ ద్వీపకల్పం మధ్య సొరంగాలను మధ్యధరా సముద్ర జలాలను వదిలి ఈజిప్ట్ సైన్యం ధ్వంసం చేసింది. గాజా సరిహద్దుల్లోని సుమారు 14 కిలోమీటర్ల మేర భారీ పైపులతో నీటిని సొరంగాల్లోకి వదిలారు. అనంతరం ఈ సముద్రపు నీటిని చేపల పెంపకానికి వినియోగించారు. అప్పట్లో ఈ చర్యను అప్పట్లో పాలస్తీనా గ్రూపులు తీవ్రంగా ఖండించాయి. అంతేకాదు, ఆ ప్రాంతంలోని నేల, తాగునీటి వనరులు దెబ్బతిన్నాయనే ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ చర్య లక్షల మంది పాలస్తీనా వాసుల జీవితాలపై ప్రతికూల ప్రభావం చూపినట్లు 2016లో ఓ నివేదిక వెల్లడించారు. తాము ఇజ్రాయేల్ అభ్యర్థన మేరకే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు ఈజిప్ట్ అధ్యక్షుడు ఎల్-సిసి అప్పట్లో తెలిపారు. అక్టోబరు 7న హమాస్ ముష్కరులు ఇజ్రాయేల్‌లోకి చొరబడి.. మారణకాండకు తెగబడ్డారు. ఈ ఘటనతో ఇజ్రాయేల్ ప్రతీకార దాడులు మొదలుపెట్టింది. గాజాలోని హమాస్ దళాల స్థావరాలను బాంబులతో నేలమట్టం చేస్తోంది.

# ఇలా చేస్తే తగ్గుతుంది..!

కొన్నిసార్లు.. ఏదో బరువు మోసినట్లు, మెడపై ఒత్తినట్లు.. మెడ నుంచి భుజాల వరకూ నొప్పి వస్తూ ఉంటుంది. ఇలా ఉంటే.. ఏ పని చేసుకోలేరు, చిన్న బరువు ఎత్తినా ఇబ్బందిగా ఉంటుంది. అదే పనిగా కంప్యూటర్ ముందు కూర్చొన్నా, వంటగదిలో గంటల కొద్దీ నిలబడి పనిచేసినా ఈ నొప్పి వస్తుంటుంది. ఈ నొప్పి నుంచి ఎలా ఉపశమనం పొందాలో ఈ స్టోరీలో చూద్దాం.

కుర్చీలో నిటారుగా కూర్చోవాలి. చేతులను అలాగే ఉంచి, భుజాలతో చెవులను తాకుతున్నట్లుగా చేయాలి. అలా 10-20 సార్లు చేయండి. ఆ తర్వాత నిటారుగా కూర్చొని మెడ వంచి తల భుజానికి ఆనేలా కొన్ని సెకన్లపాటు ఉంచాలి. ఇరువైపులా కొద్దిసేపు ఇలా చేస్తే నొప్పి నుంచి కొంత ఉపశమనం లభిస్తుంది.

నొప్పి ఎక్కువగా ఇబ్బంది పెడుతుంటే.. పని పక్కన పెట్టి, కొంచెం సేపు పడుకొని విశ్రాంతి తీసుకోండి. ఇంకా తగ్గకపోతే.. ఏదైనా క్లాత్‌లో ఐస్ క్యూబ్స్ వేసుకుని నొప్పి ఉన్న ప్రాంతంలో అద్ది ఉంచండి. 10-20 నిమిషాలు ఉంచితే నొప్పి దూరమవుతుంది. రోజులో కనీసం 3-4 సార్లు ఇలా చేస్తే నొప్పి కొంత తగ్గుతుంది.

చేతులను ముందుకు చాచి, ఒక్కో చేతిని సవ్య, అపసవ్య దిశల్లో సర్కిల్‌లో తిప్పాలి. ఇలా 5-10 నిమిషాలు చేసినా ఉపశమనం దొరుకుతుంది. %ంష్ట్రశీబశ్రీనవతీ జూఖఱఅ మెడ నుంచి భుజం వరకు నొప్పి ఇబ్బంది పెడుతుంటే.. చేతులను పక్కకీ, ముందుకీ చాచండి.. ఆ తర్వాత కిందకి దించండి. కుర్చీలో మెడను వెనక్కి వాల్చినట్లు కూర్చున్నా మంచిదే.

శరీరం అలసి పోయినా.. ఏదో పొడుస్తున్నట్లుగా ఈ నొప్పి వస్తుందని నిపుణులు అంటున్నారు. అదే పనిగా కూర్చొని లేదా నిల్చొని ఉంటున్నామని అనిపిస్తే మధ్య మధ్యలో






నడవడం, కాసేపు చేతులు, మెడ స్ట్రెచింగ్ వంటివి చేస్తే ఈ సమస్య ఉండదు. గోరువెచ్చని నీటిలో కాస్త కళ్లుప్పు వేసుకొని స్నానం చేసినా వాపు కారణంగా వచ్చే నొప్పు తగ్గుతుంది. లేదూ వేడినీటి కాపడమైనా సరిపోతుం ది. అయితే నేరుగా చర్మంపై పెట్టకండి. ఏంత చేసిన నొప్పి తగ్గకపోతే.. డాక్టర్‌ను సంప్రదిం చడం మేలు.

# చలికాలంలో వెల్లుల్లి తింటే..



చలికాలంలో డైట్‌లో చేంజెస్ చేయడం చాలా ముఖ్యం. కొన్ని ఫుడ్స్ తీసుకుంటే ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చు. అందులో భాగంగా వెల్లుల్లి తినడం ఎందుకు ముఖ్యమో తెలుసుకుందాం.

చలికాలంలో వెల్లుల్లి తింటే చాల సమస్యలు దూరమవుతాయి. వెల్లుల్లిలో జలుబు, ఫ్లూ వంటి సమస్యలని దూరం చేసే ఎన్నో లక్షణాలు ఉన్నాయి. వెల్లుల్లిలో ఉండే కొన్ని పోషకాలు ఇమ్యూనిటీని బలంగా చేస్తాయి. దీంతో చాలా ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. అవేంటో తెలుసుకోండి.



వెల్లుల్లిలోని పోషకాలు.. వెల్లుల్లిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి ఇన్ఫెక్షన్లతో పోరాడేందుకు సాయపడతాయి. అల్లిసిన్ అనే సమ్మేళనం కూడా ఉంటుంది. ఇది ఇన్ఫెక్షన్స్ నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చు. వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. దీంతో ఫ్రీ రాడికల్స్ నుండి శరీర కణాలను దెబ్బతినకుండా కాపాడి ఇమ్యూనిటీని పెంచుతాయి.


జలుబు, ఫ్లూ.. చలికాలంలో జలుబు, దగ్గు వంటి సమస్యలతో చిన్నపిల్లలే కాకుండా పెద్దలు కూడా బాధపడుతుంటారు. అలాంటి వారు రెగ్యులర్‌గా వెల్లుల్లిని తినాలి. వెల్లుల్లిని పచ్చళ్ళ, కూరల్లో కలపి తింటే ఇమ్యూనిటీ పెరిగి జలుబు దూరమవుతుంది.


శరీర ఉష్ణోగ్రత పెరగడం.. వెల్లుల్లిలో వేడి పుట్టించే గుణాలు ఉన్నాయి. ఇవి శరీర ఉష్ణోగ్రతని పెంచి చలిని తగ్గిస్తుంది. వెల్లులి తీసుకుంటే రక్త ప్రసరణ పెరుగుతుంది. ఇది చేతులు, కాళ్ళకి వెచ్చదనాన్ని అందించి జలుబు నుండి ఉపశమనం అందుతుంది.

గుండె ఆరోగ్యం.. చలికాలంలో వెల్లుల్లి రసం తీసుకుంటే వ్యాధులని తగ్గించి గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రక్తపోటుని తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. రక్తప్రసరణ మెరుగ్గా ఉంటుంది. చలికాలంలో గుండెపోటు, ఇతర సమస్యలు దూరమవుతాయి.

ఇమ్యూనిటీ.. వెల్లుల్లిలోని అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, ఇమ్యునోమోడ్యులేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవన్నీ కూడా ఇమ్యూనిటీని పెరుగుతుంది. కాబట్టి, చలికాలంలో వెల్లుల్లి తినడం మంచిది. జీర్ణరసాలు, ఎంజైమ్స్ ఉత్పత్తిని ప్రేరేపించడంలో సాయపడుతుంది. ఆహారాన్ని జీర్ణం చేయడం, పోషకాలను గ్రహించడాన్ని సులభతరం చేస్తుంది. దీంతో ఆహారం నుండి అవసరమైన పోషకాలు శరీరానికి అందుతాయి.

# ఈ జాగ్రత్తలు కచ్చితంగా తీసుకోవాలి







మేకప్ అంటే అమ్మాయిలకు ఎంతిష్టమో స్పెషల్‌గా చెప్పనవరం లేదు. పార్టీలు, ఫంక్షన్స్ ఉన్నప్పుడైతే మేకప్ తప్పని సరి. ఇష్టంతోనే కాదు.. కొందరు వృత్తిలో భాగంగానూ రోజూ మేకప్ వేసుకోవలసి ఉంటుంది. రోజూ మేకప్ వేసుకుంటే.. అది చర్మంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. మేకప్ ఉత్పత్తుల్లో కెమికల్స్ కారణంగా చర్మం దెబ్బతింటుంది. మేకప్ కారణంగా చర్మం పొడిబారడం, మొటిమలు, వృద్ధాప్య ఛాయలు త్వరగా రావడం వంటి సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. ప్రీ, పోస్ట్ మేకప్ తీసుకుంటే.. మేకప్ నుంచి చర్మాన్ని రక్షించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. చర్మాన్ని మేకప్ నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

సరైన బేస్ ఎంచుకోండి..

మీ రు మేకప్ వేసుకునేముందు, చర్మానికి సరైన బేస్ అప్లై చేయడం చాలా ముఖ్యం. పగటిపూట.. ఫౌండేషన్, క్రీమ్‌ను ధరించే ముందు ప్రైమర్ లాంటి ముగింపుని ఇచ్చే మాయిశ్చరైజర్‌లు, సన్‌స్క్రీన్‌లు అప్లై చేసుకోవడం చాలా ముఖ్యం. సాయంత్రం పూట మేకప్ వేసుకుంటుంటే.. నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌లను ఉపయోగించి చర్మాన్ని హైడ్రేట్ చేయడం ముఖ్యం, దాని తర్వాత.. మేకప్ ఎక్కువసేపు ఉండటానికి.. జెల్ ఆధారిత ప్రైమర్‌ను అప్లై చేయండి.

మేకప్ ఉత్పత్తులకు రంగు, సువాసన ఇవ్వడానికి వాటిలో విషపూరితమైన కెమికల్స్ వాడే అవకాశం ఉంది. ఈ కెమికల్స్ మీ చర్మానికి హాని చేస్తాయి. మీ మేకప్ ఉత్పత్తులలో హానికరమైన కెమికల్స్ లేకుండా జాగ్రత్తపడండి. పారాబెన్స్, ఫార్మాల్డిహైడ్, పాదరసం, థాలేట్స్, సీసం, సమ్మేళనాలు ఎండోక్రైన్ వ్యవస్థలు, సంతానోత్పత్తికి అంతరాయం కలిగిస్తాయి. ఈ కెమికల్స్ కారణంగా.. క్యాన్సర్ ముప్పు కూడా పెరుగుతుంది. మీరు సాధ్యమైనంత వరకు సహజ ఉత్పత్తులు వాడటానికి ప్రయత్నించండి. మీ చర్మానికి మాత్రమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా సురక్షితమైన మేకప్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం.

మేకప్ బ్రష్‌లను శుభ్రం చేయండి.. మేకప్ అప్లై చేయడానికి ఉపయోగించే బ్రష్‌లు, స్పాంజ్‌లు, అప్లికేటర్‌లను శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మీ మేకప్ బ్రష్‌లను యాంటిసెప్టిక్ లిక్విడ్ సబ్బుతో డీప్ క్లీన్ చేయాలి. బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్ ఉపయోగించి స్పాంజ్‌లను శుభ్రం చేసుకోవాలి. స్పాంజ్‌లను బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్‌తో శుభ్రం చేసుకోవచ్చు. ఇవి స్పాంజ్‌ల నుంచి కన్సీలర్, ఫౌండేషన్ మరకలను తొలగిస్తుంది. ప్రతిరోజూ మేకప్ వేసుకునే వారు.. వారానికి రెండుసార్లు మేకప్ బ్లష్‌లను శుభ్రం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బ్రష్‌లు, స్పాంజ్‌లను ఆరబెట్టడానికి హెయిర్‌డ్రైర్‌ను ఉపయోగించవచ్చు.

మేకప్ శుభ్రంగా రిమూవ్ చేయండి.. మేకప్‌ను సరిగ్గా రిమూవ్ చేయకపోతే.. చర్మ సమస్యలు ఎదురవుతాయి. మేకప్ తొలగించుకునే క్రమంలో రిమూవర్ ఉపయోగించినా.. గట్టిగా రుద్దుతూ మరీ శుభ్రం చేసుకుంటారు కొంతమంది. అయితే ఇలా చేయడం వల్ల చర్మం డ్యామేజ్ అయ్యే ప్రమాదమే ఎక్కువ అంటున్నారు నిపుణులు. అందుకే నెమ్మదిగా తొలగించుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో చర్మానికి జిడ్డుగా అతుక్కుపోయిన మేకప్‌ను ముందుగా కరిగించాల్సి ఉంటుంది. ఇందుకోసం మేకప్‌ను తొలగించే క్లెన్సర్లు బయట దొరుకుతాయి. కాస్త ఎక్కువగా మేకప్ వేసిన భాగంలో ఈ కాటన్‌ని కొన్ని సెకన్ల పాటు అలాగే ఉంచాలి. ఇలా చేయడం వల్ల మేకప్ కరిగిపో తుంది. అప్పుడు తొలగించడం సులభమవు తుంది. ఆ తర్వాత. . ఒక టీస్పూన్ కొబ్బరి నూనెను చేతు ల్లోకి తీసుకొని ముఖా నికి, మెడకు బాగా పట్టించి 2-3 నిమిషాల తర్వాత కాటన్ ప్యాడ్లతో తుడిచేసుకుంటే సరి. లిప్‌స్టిక్‌ను సైతం కొబ్బరినూనెతో ఇలాగే తొలగించుకోవచ్చు. కొన్ని రకాల మేకప్ రిమూవర్స్ చర్మంలోని సహజ సిద్ధమైన నూనెల్ని తొలగిస్తాయి. ఇలాంట ప్పుడు మేకప్ తొలగించుకొని, ముఖం శుభ్రం చేసు కున్న తర్వాత చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం తప్పనిసరి. ఇక పెదాలకు లిప్‌బామ్, కళ్లకు ఐ క్రీమ్.. వంటివీ ఆయా భాగాల్ని తేమగా ఉంచేందుకు తోడ్పడతాయి.

# ముఖం మెరుస్తుందట..



ముఖం అందంగా కనిపించాలని చాలా మంది రోజ్‌వాటర్ రాస్తుంటారు. కానీ, అందులో బంగాళాదుంప రసం కలిపి ముఖానికి రాస్తే మరింత కాంతివంతంగా మారుతుంది. పూర్తి వివరాలు తెలుసుకోండి. ఈ రెండింటిని కలిపి రాస్తే మొటిమలు, మచ్చలు తగ్గి ముఖం మెరుస్తుందట.. సాధారణంగా ముఖంపై మచ్చలు పోగొట్టి అట్రాక్టివ్‌గా కనిపించాలంటే బంగాళాదుంప రసం హెల్ప్ చేస్తుంది. దీని వల్ల చర్మానికి మేలు జరుగుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్, మినరల్స్, విటమిన్స్ చర్మాన్ని చక్కగా కనిపించేలా చేస్తాయి.

బంగాళాదుంప, రోజ్‌వాటర్..

బంగాళాదుంప రసం, రోజ్ వాటర్ కలిపి ముఖానికి అప్లై చేస్తే చర్మానికి మేలు జరుగుతుంది. అవేంటి? ఈ రెండింటిని కలిపి ఎలా అప్లై చేయాలి. వీటి వల్ల కలిగే లాభాలు ఏంటో పూర్తిగా తెలుసుకోండి.

మొటిమలు.. ఈ రెండింటిని కలిపి రాస్తే ముఖంపై మొటిమల సమస్య కూడా తగ్గుతుంది. రెండింటిని బాగా కలిపి ముఖానికి అప్లై చేసి తర్వాత సాధారణ నీటితో కడగాలి. ఇలా చేస్తే మొటిమల సమస్య తగ్గుతుంది.





పిగ్మంటేషన్.. మీ చర్మం నల్లగా ఉంటే బంగాళాదుంప రసం, రోజ్ వాటర్ రెండూ కూడా డార్క్ స్కిన్‌ని దూరం చేస్తుంది. చర్మం నల్లబడడం, పిగ్మంటేషన్ రెండింటిని దూరం చేస్తాయి. ఇందుకోసం రెండింటిని కలిపి చర్మానికి అప్లై చేసి 10 నుండి 15 నిమిషాల పాటు అలానే ఉంచి చర్మాన్ని క్లీన్ చేయండి. ఇక చర్మంపై ఏర్పడిన మచ్చల్ని తగ్గించడంలోనూ రోజ్ వాటర్, బంగాళాదుంప జ్యూస్ హెల్ప్ చేస్తుంది. ఈ రెండింటిని ఓ గిన్నెలో కలిపి అందులోనే పసుపు రాయండి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి 20 నిమిషాల తర్వాత ముఖాన్ని క్లీన్ చేస్తే మచ్చలు తగ్గి ముఖం కాంతివంతంగా మారతుంది.



# ఈ స్నాక్స్ తింటే.. బరువు కంట్రోల్‌లో ఉంటుంది..!

శీతాకాలంలో కొంతమంది బరువు పెరుగుతుంటారు. వాతావరణం చల్లగా ఉండటం, చలి వంటి కారణాల వల్ల.. వ్యాయమం చేయడానికి చాలామంది బద్ధకిస్తూ ఉంటారు. అంతేకాదు, ఈ సీజన్‌లో జీవక్రియ పనితీరు నెమ్మదిస్తుంది. దీంతో శరీరంలో పేరుకున్న ప్యాట్ కరగడానికి చాలా కష్టం అవుతుంది. దీంతో చాలామంది బరువు పెరుగుతారు. బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి మన డైట్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సీజన్ కొన్ని హెల్తీ స్నాక్స్ మన డైట్‌లో చేర్చుకుంటే.. బరువును కంట్లోల్‌లో ఉంచడానికి సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. వీటిలో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి మీ ఆకలని కంట్రోల్‌లో ఉంచుతాయి, కేలరీ ఇన్‌టేక్ తగ్గిస్తాయి. తద్వారా బరువు కంట్రోల్‌లో ఉంటుంది. అంతకాదా, బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచడానికి, రోజంతా మిమ్మల్ని యాక్టివ్‌గా ఉంచడానికీ తోడ్పడతాయి.?

వేయించిన శనగలు.. మీ బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి, బరువు తగ్గించుకోవడానికి.. వేయించిన శనగలు బెస్ట్ స్నాకింగ్ ఆప్షన్. సెనగల్లోని ప్రొటీన్, ఫైబర్ కలిసి నెమ్మదిగా జీర్ణం కావడంతోపాటు ఆకలికి సంబంధించిన హార్మోన్ శాతాన్ని తగ్గిస్తాయి. ఫలితంగా క్యాలరీల శాతం తగ్గడంతో సెనగల్ని తినేవాళ్లలో బరువుతోపాటు నడుం చుట్టుకొలత కూడా తగ్గిందని నిపుణులు అంటున్నారు. సెనగల్లోని ఫైబర్ మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది. ఫైబర్ పొట్టలోని బ్యాక్టీరియాను ఆరోగ్యంగానూ ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌నీ తగ్గిస్తుంది.

బ్రెర్రీలు, యోగర్ట్.. యోగర్ట్‌లో ప్రొటీన్ అధికంగా ఉంటుంది.. ఇది కణజాలాలను నిర్మించడానికి, మరమ్మత్తు చేయడానికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్ రిచ్ బెర్రీలను పెరుగులో యాడ్ చేసుకుని తింటే.. శరీరానికి అవసమైన విటమిన్లు, మినరల్స్ అందిస్తుంది. గట్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

డార్క్ చాక్లెట్.. డార్క్ చాక్లెట్‌లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. రా కోకో పౌడర్, 80-90 శాతం డార్క్ చాక్లెట్ ఉన్నవే ఎంచుకోండి. ఇది చెడు కొవ్వును తగ్గించడమే కాదు రోగనిరోధక శక్తినీ పెంచుతుంది. రోజుకి 1 లేదా 2 క్యూబ్స్ తీసుకుంటే చాలు.





ఆల్మండ్ బటర్, యాపిల్ ముక్కలు.. యాపిల్స్‌లో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఫైబర్ మీ కడుపును నిండుగా ఉంచుతుంది, తద్వారా మీ అతిగా తినకుండా కంట్రోల్‌లో ఉంచుతుంది. ఇది మీరు బరువు పెరగకుండా సహాయపడుతుంది. ఆల్మెండ్ బటర్‌లోని ఆరోగ్యకరమైన కొవ్వులు శరీరానికి మేలు చేస్తాయి.



వేయించిన నట్స్.. బాదం, వాల్‌నట్స్, జీడిపప్పులు, పిస్తా వంటి డ్రైఫ్రూట్స్‌లో పోషకాలు అధికంగా ఉంటాయి. రోజూ గుప్పెడు వేయించిన డ్రై ఫ్రూట్స్ తింటే.. మీ కడుపు నిండుగా ఉంటుంది. ఈ గింజల్లోని ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు మీ బరువును కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను తగ్గించి.. మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

ఉడకబెట్టిన చిలగడదుంపలు.. చిలగడ దుంపల్లో బీటా-కెరొటిన్, విటమిన్-ఈ, సి, బి-6, పొటాషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. వీటిల్లో గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, ఇది బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది. ఈ దుంపల్లో మనకి అవసరమైన ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది శరీర కణాల సామర్థ్యాన్ని పెంచి అన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరాని మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా రోగ నిరోధక వ్యవస్థకు కీలకమైన తెల్లరక్తకణాల ఉత్పత్తికి సాయపడతాయి. వీటిలో ఉండే కెరొటెనాయిడ్స్ యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తూ రక్తంలో చక్కెర స్థాయిని, ఇన్సులిన్‌ను నియంత్రిస్తాయి. తద్వారా తిన్న పదార్థాలు కొవ్వుగా మారకుండా చేస్తాయి. ఇవి స్నాక్ రూపంలో తీసుకుంటే.. మీ బరువు కంట్రోల్‌లో ఉంటుంది.



# జాబ్ ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. ఈ 5 ఫుడ్స్ అసలు తినొద్దు.. !

మీ డ్రీమ్ జాబ్ ఇంటర్వ్యూ కోసం మీరు చాలా బాగ రెడీ అయ్యారు. ఆ జాబ్ మీకే వస్తుంది అనే నమ్మకంతో ఉన్నారు. ఇంటర్వ్యూ చేసే వారి ఎదుట చాలా కాన్ఫిడెంట్‌గా కూర్చున్నారు. అంతా మీరు అనుకున్నట్లే జరుగుతుంది, ప్రతీది కరెక్ట్‌గా ఉంది అనుకునే సమయంలో.. మీ పొట్టలో గడబిడగా ఉన్నట్లు, కడుపులో నుంచి శబ్దాలు, నోటి నుంచి బ్రేవ్ మనే సౌండ్స్ వస్తే.. ఇంటర్వ్యూ చేసే వ్యక్తి మిమ్మల్ని వింతగా, అశ్చర్యంగా చూస్తూ ఉంటారు. ఈ పరిస్థితి మీకు ఎబ్బెట్టుగా అనిపించవచ్చు. మీరు ఇంటర్వ్యూకు వచ్చే ముందు తిన్న ఆహారం వల్ల ఈ వింత పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉంది.



ఇబ్బందికర పరిస్థితులను నివారించడానికి ఇంటర్వ్యూకు వెళ్లే ముందు పూర్తిగా నివారించాల్సిన కొన్ని ఆహారాలు ఉన్నాయి.



ఉల్లిపాయలు, వెల్లుల్లి.. ఉల్లిపాయలు, వెల్లుల్లి దాదాపు అన్ని వంటల్లో ఉంటాయి. అయితే, జాబ్ ఇంటర్వ్యూకు వెళ్లేటప్పుడు.. ఉల్లిపాయ, వెల్లుల్లి ఉన్న వంటకాలను తినకుండా ఉండటం మంచిది. ఈ రెండు ఆహారాలకు ఘాటైన వాసన ఉంటుంది, ఇవి నోటిద దర్వాసనకు కారణం అవుతాయి. మీ నోటి నుంచి దుర్వాసన వస్తే.. మిమ్మల్ని ఇంటర్వ్యూ చేసే వ్యక్తికి మీపై చెడు అభిప్రాయం కలుగిస్తుంది, మీరు శుభ్రంగా ఉండరనే అభిప్రాయం వారికి కలుగుతుంది. ఉల్లిపాయ, వెల్లుల్లి కడుపు ఉబ్బరం, కడుపులో అసౌకర్యం వంటి సమస్యలను కూడా కలిగిస్తాయి. ఒకవేళ మీరు ఇంటర్వ్యూకు ముందు వాటిని తిన్నా.. కచ్చితంగా బ్రష్ చేసుకోండి.



వేయించిన ఆహారం.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు వేయించిన ఆహారాన్ని నివారించండి. వేయించిన ఆహార పదార్థాల్లో.. నూనె ఎక్కువగా ఉంటుంది. ఇది అజీర్ణం, వికారం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అవి మీ కడుపులో రంబ్లింగ్ శబ్దాలను కూడా కలిగిస్తాయి, ఇది చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. మీ ఇంటర్వ్యూకు వెళ్లే ముందు కచోరీ, ఫ్రెంచ్ ఫ్రైస్, పకోడి వంటి ఫ్రైడ్ ఫుడ్స్ తినొద్దు.



కెఫిన్.. చాలామంది ఇంటర్వ్యూలో యాక్టివ్‌గా సమాధానాలు చెప్పడానికి, రిఫ్రెష్‌గా ఉండటానికి.. కాఫీ, టీ లాంటి కెఫిన్ డ్రింక్స్ తాగుతుంటారు. అయితే, ఇంటర్వ్యూకు వెళ్లే ముందు ఇవి తాగితే.. మీ ఏకాగ్రత దెబ్బతింటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని వాటికి పూర్తిగా దూరం పెట్టడం మంచిది.



షుగర్ ఫుడ్స్.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. స్వీట్స్, కేక్‌లు, డోనట్స్, చాక్లెట్స్, క్యాండీలు వంటి.. చక్కెర అధికంగా ఉండే ఫుడ్స్ తినొద్దు. ఇవి వికారం, వణుకుతున్న అనుభూతిని కలిగిస్తుంది. వాటికి బదులు ప్రొటీన్, ఫైబర్ రిచ్ ఫుడ్స్ తీసుకోండి. ఇవి మమ్మల్ని యాక్టివ్‌గా ఉంచుతాయి.

కార్బోనేటేడ్ డ్రింక్స్.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. కార్బోనేటేడ్ డ్రింక్స్‌కు దూరంగా ఉండాలి. వీటిలో చక్కెరతో పాటు కార్బన్ డై ఆక్సైడ్ కూడా ఉంటుంది. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. దీనికారణంగా గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఎదురవుతాయి.



# డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్..

న్యూ ఇయర్ వేళ సినీ నటుడు ప్రభాస్ ప్రత్యేక వీడియో రిలీజ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తూ ఒక వీడియోను విడుదల చేశారు. అందులో డ్రగ్స్‌తో కలిగే అనర్థాలను వివరించారు.
న్యూ ఇయర్ వేళ సినీ నటుడు ప్రభాస్ ప్రత్యేక వీడియో రిలీజ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తూ ఒక వీడియోను విడుదల చేశారు. అందులో డ్రగ్స్‌తో కలిగే అనర్థాలను వివరించారు. లైఫ్‌లో మనకు బోలెడన్ని ఆనందాలు ఉన్నాయని.. జీవితంలో కావాల్సినంత ఎంటర్‌టైన్‌మెంట్ ఉందని ప్రభాస్ తెలిపారు. మనల్ని ప్రేమించే, మన కోసం బతికేవాళ్లు ఉన్నప్పుడు.. జీవితాన్ని నాశనం చేసే డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్ అని ప్రశ్నించారు. మాదక ద్రవ్యాలకు నో చెప్పాలని పిలుపునిచ్చారు. మీకు తెలిసిన వాళ్లు ఎవరైనా డ్రగ్స్‌కు బానిసలు అయితే టోల్‌ఫ్రీ నంబర్ 8712671111కు కాల్ చేయాలని సూచించారు. డ్రగ్స్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బాధితులు కోలుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు.

# 'సంక్రాంతి' కోసం వేషాలు!

ప్రస్తుత కాలంలో సినిమాలను మంచి కంటెంట్‌తో తీయడం ఎంత ముఖ్యమో దాన్ని ప్రేక్షకుల్లోకి తీసుకు వెళ్లడం కూడా అంతే ముఖ్యం. ఎంత మంచి సినిమా తీసినా సరైన రీతిలో ప్రమోషన్ చేయలేకపోతే ఫలితం తిరగబడుతుంది. యావరేజ్ సినిమాలు భారీ పబ్లిసిటీ స్టంట్స్‌తో భారీ వసూళ్లు సొంతం చేసుకున్న సందర్భాలు చాలా ఉన్నాయి. అందుకే ఈమధ్య కాలంలో ఎక్కువగా ఫిల్మ్ మేకర్స్ ప్రమోషన్స్ విషయంలో దృష్టి పెడుతున్నారు. ఈ విషయంలో డైరెక్టర్ అనిల్ రావిపూడి ఎప్పుడూ ముందే ఉంటారు.

2025 సంక్రాంతికి రాబోతున్న మూడు సినిమాల్లో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకి ఎక్కువ బజ్ క్రియేట్ అయ్యింది అనడంలో సందేహం లేదు. ఎందుకంటే గత రెండు మూడు వారాలుగా దర్శకుడు అనిల్ రావిపూడి చేస్తున్న హడావుడి అలా ఉంది. పాటల విడుదల కోసం ప్రత్యేక వీడియోలు, తర్వాత వాటికి సంబంధించిన ప్రమోషన్, టైటిల్‌పై ఫన్నీ స్కిట్స్, స్టేజ్ షోలు, ఈవెంట్స్, మీడియా సమావేశాలు ఇలా వరుసగా ప్రమోషన్స్ ప్లాన్ చేశారు. దీంతో సంక్రాంతికి వస్తున్నాం సినిమాపై అంచనాలు పెరిగాయి.

అనిల్ రావిపూడి చేస్తున్న ప్రమోషన్ జిమ్మిక్కుల వల్ల గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్ కంటే ఎక్కువ బజ్ ఈ సినిమాకే క్రియేట్ అయింది. వెంకటేష్‌ను మళ్లీ పాత సినిమాల్లో మాదిరిగా, ఫ్యామిలీ హీరోగా ఈ సినిమాలో చూడబోతున్నామని మొదటి నుంచి అనిల్ చెబుతున్నారు. సినిమా మొదటి ప్రెస్ మీట్‌లో పాత్రలను పరిచయం చేయడం, ఆ పాత్రలు స్టేజ్ మీద సైతం యాక్టింగ్ చేయడం వంటి పబ్లిసిటీ స్టంట్స్ మొదలుకుని విడుదల ముందు ప్రత్యేక ఇంటర్వ్యూల్లో విభిన్న గెటప్స్‌లో కనిపించడం వరకు ప్రతి ఒక్కటీ సినిమాను జనాల్లోకి విపరీతంగా తీసుకు వెళ్లేలా చేస్తున్నాయి.

సంక్రాంతికి వస్తున్నాం సినిమా ప్రమోషన్‌లో భాగంగా వెంకటేష్‌తో పాటు దర్శకుడు అనిల్ రావిపూడి, హీరోయిన్ ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరిలు ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఆ ఇంటర్వ్యూలో వెంకటేష్ సూపర్ హిట్ సినిమాల్లోని పాత్రలతో అనిల్ రావిపూడి, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరిలు కనిపించబోతున్నారు. అనిల్ రావిపూడి జయం మనదేరా సినిమాలోని మహాదేవ నాయుడుగా, చంటి సినిమాలోని చంటి పాత్రతో ఐశ్వర్య రాజేష్, బొబ్బిలి రాజాగా మీనాక్షి చౌదరిలు ఇంటర్వ్యూకు హాజరు అయ్యారు. ఇక హైలెట్ విషయం ఏంటంటే నిర్మాత దిల్ రాజు.. ఘర్షణలో డీసీపీ రామచందర్ గెటప్‌లో సందడి చేశారు. ఇందుకు సంబంధించిన ప్రోమోలు బాగా వైరల్ అవుతున్నాయి. సినిమాని ఇంతగా ప్రమోట్ చేయడం కేవలం అనిల్ రావిపూడికే చెల్లింది అంటూ పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

సంక్రాంతి కానుకగా సంక్రాంతికి వస్తున్నాం అంటూ టైటిల్‌ను పెట్టినప్పటి నుంచి ఏదో ఒకరకంగా సినిమాను వార్తల్లో ఉంచడంతో పాటు, సినిమాపై హైప్ క్రియేట్ అయ్యే విధంగా ఆయన ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. కథ క్లైమాక్స్‌కి వచ్చింది అన్నట్లు ఇప్పుడు విడుదల ముందు అనిల్ రావిపూడి క్రియేటివిటీ పీక్స్‌కి చేరింది. ఆయన ప్రమోషన్స్ సినిమాలో ఎంతటి వినోదాన్ని అందించబోతున్నామో తెలియజేయడంతో పాటు సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి కలిగించేలా చేస్తున్నారు. ట్రైలర్ విడుదల తర్వాత మరింతగా అంచనాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. భీమ్స్ అందించిన మూడు పాటలు ఇప్పటికే వచ్చాయి. మూడు పాటలకు మంచి స్పందన దక్కింది. ముఖ్యంగా వెంకటేష్ పాడిన పాట బ్లాక్ బస్టర్‌గా నిలుస్తుందని యూనిట్ సభ్యులు నమ్మకంగా ఉన్నారు.



# అన్‌స్టాపబుల్ సెట్‌లో రామ్ చరణ్ సందడి..



నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న సూపర్ హిట్ టాక్ షో 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే' ఇప్పటికే పలువురు స్టార్స్ సందడి చేశారు. తాజాగా ఈ షోలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సందడి చేసేందుకు రెడీ అయ్యారు. నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న సూపర్ హిట్ టాక్ షో 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే' ఇప్పటికే మూడు సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకున్న ఈ షో నాలుగో సీజన్‌లో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఈ సీజన్‌లో ఇప్పటికే పలువురు స్టార్స్ సందడి చేశారు. తాజాగా ఈ షోలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సందడి చేసేందుకు రెడీ అయ్యారు. ఇందులో భాగంగా షో షూటింగ్‌లో రామ్ చరణ్ పాల్గొన్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం. డాకు మహారాజ్, గేమ్ ఛేంజర్ తో ఇండస్ట్రీకి గ్రాండ్ సక్సెస్ ఇవ్వబోతున్నాం' అంటూ బాలకృష్ణ తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. నాలుగో సీజన్‌లో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు, అల్లు అర్జున్, తమిళ నటుడు సూర్యలతో పాటు నవీన్ పొలిశెట్టి, వెంకటేశ్ తదితరులు వచ్చి సందడి చేసిన విషయం తెలిసిందే. దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సురేశ్ బాబు వంటి వారు కూడా పాల్గొని వారి సినిమా ప్రమోషన్ చేశారు. ఇప్పుడు చరణ్ సందడి చేయబోతున్నారు. ఇది తెలుసుకున్న మెగా అభిమానులు తెగ ఖుషీ అవుతున్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే.

ఇక, నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109గా తెరకెక్కుతున్న ఈ మూవీకి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్ పోషిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.






# సమంతకు థ్యాంక్స్ చెప్పిన కీర్తి సురేశ్

'మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ వరుణ్ ధావన్‌తో కలిసి 'బేబీ జాన్' చిత్రంలో నటించింది. 'మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ తెలుగు, తమిళంలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే బాలీవుడ్‌లోకి కూడా ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. వరుణ్ ధావన్‌తో కలిసి 'బేబీ జాన్' చిత్రంలో నటించింది. ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ క్రమంలో 'బేబీ జాన్' చిత్రంలో అవకాశం గురించి మహానటి తాజాగా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టింది. స్టార్ నటి సమంత కారణంగానే తనకు 'బేబీ జాన్' చిత్రంలో నటించే గొప్ప అవకాశం వచ్చిందని సంతోషం వ్యక్తం చేసింది. ఈ మేరకు సామ్‌కు థ్యాంక్స్ చెప్పింది.తనవల్లే ఆ అవకాశం వచ్చిందంటూ.. సమంతకు థ్యాంక్స్ చెప్పిన కీర్తి సురేశ్ వరుణ్ ధావన్‌తో కలిసి 'బేబీ జాన్' చిత్రంలో నటించింది.

'మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ తెలుగు, తమిళంలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే బాలీవుడ్‌లోకి కూడా ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. వరుణ్ ధావన్‌తో కలిసి 'బేబీ జాన్' చిత్రంలో నటించింది. ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ క్రమంలో 'బేబీ జాన్' చిత్రంలో అవకాశం గురించి మహానటి తాజాగా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టింది. స్టార్ నటి సమంత కారణంగానే తనకు 'బేబీ జాన్' చిత్రంలో నటించే గొప్ప అవకాశం వచ్చిందని సంతోషం వ్యక్తం చేసింది. ఈ మేరకు సామ్‌కు థ్యాంక్స్ చెప్పింది.

# మరో వివాదంలో ఇరుక్కున్న మంచు ఫ్యామిలీ..

మంచు ఫ్యామిలీ మరో వివాదంలో చిక్కుకుంది. మంచు మనోజ్, మోహన్ బాబు మధ్య జరిగిన ఆస్తి వివాదం, ఆ తర్వాత జరిగిన పరిణామాలు తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల సంచలనం సృష్టించాయి. ఆ విషయాలు ఇప్పుడిప్పుడే సద్దుమణుగుతున్నాయనగా.. మంచు ఫ్యామిలీ మరో వివాదంలో ఇరుక్కుంది. మంచు ఫ్యామిలీ మరో వివాదంలో చిక్కుకుంది. మంచు మనోజ్, మోహన్ బాబు మధ్య జరిగిన ఆస్తి వివాదం, ఆ తర్వాత జరిగిన పరిణామాలు తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల సంచలనం సృష్టించాయి. ఆ విషయాలు ఇప్పుడిప్పుడే సద్దుమణుగుతు న్నాయనగా.. మంచు ఫ్యామిలీ మరో వివాదంలో ఇరుక్కుంది. మంచు విష్ణు సిబ్బంది అడవి పందులను వేటాడటం ఇప్పుడు వైరల్‌గా మారింది. హైదరాబాద్ జల్‌పల్లిలోని అటవీ ప్రాంతంలో మంచు విష్ణు మేనేజర్ కిరణ్ చిట్ట అడవి పందులను వేటాడాడు. వేటాడిన అడవి పందిని ఎలక్ట్రీషియన్ దేవేంద్ర ప్రసాద్ బంధించి తీసుకొచ్చాడు. అడవి పందిని వేటాడి తీసుకెళ్లినట్లు మేనేజర్ కిరణ్, ఎలక్ట్రీషియన్ ప్రసాద్‌పై ఇప్పటికే పలు ఆరోపణలు వచ్చాయని మంచు మనోజ్ తెలిపారు.ర్యలను తప్పుబడుతూ పలుమార్లు అభ్యంతరాలు కూడా వ్యక్తం చేశానని చెప్పారు. అయినప్పటికీ వారిద్దరూ పట్టించుకోకుం డా ఇలాగే చేశారని చెప్పారు. ఇదిలా ఉంటే మంచు విష్ణు సిబ్బంది అడవి పందులను బంధించి తీసుకెళ్తున్న వీడియోలు ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.





# జాన్వీ కపూర్ రివ్యూ

తమిళ అగ్ర కథానాయకుడు శివ కార్తికేయన్ నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన అమరన్ చిత్రానికి బాలీవుడ్ స్టార్ నటి జాన్వీకపూర్ రివ్యూ ఇచ్చారు.

తమిళ అగ్ర కథానాయకుడు శివ కార్తికేయన్ నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ అమరన్. ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. శివ కార్తికేయన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ ఏడాది 'అమరన్' బెస్ట్ మూవీ అని పేర్కొన్నారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'అమరన్' చిత్రాన్ని చూడటం కాస్త ఆలస్యమైనట్లు చెప్పుకొచ్చారు. ఈ చిత్రంలోని ప్రతీ సన్నివేశం తన హృదయాన్ని కదిలించిందని.. ఒక మంచి సినిమాతో ఈ ఏడాదిని ముగించినట్లు జాన్వీ తన స్టోరీస్‌లో రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,